# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఢిల్లీవెళ్లిన ముఖ్యమంత్రి

నేటి ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకారానికి హాజరు

4

# ఆపద్బాంధవుడు లోకేష్!



- తెలుగువారికి కష్టం వస్తే అరక్షణం ఆగడు
- యువనేత చొరవ.. నేపాల్లో చిక్కుకున్న రాష్ట్రవాసులందరూ స్వస్థలాలకు
- సంక్షోభ సమయంలో తక్షణ స్పందన

**మీ కరుణకు అభినందనలు**
- లోకేష్ టీంను అభినందించిన సీఎం చంద్రబాబు

2

- ప్రత్యేక విమానాలు, వాహనాలు ఏర్పాటు
- ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి 144 మంది
- బీహార్ సరిహద్దు ద్వారా భారత్ లోకి 22 మంది
- సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా దేశ సరిహద్దులోని నేపాల్ గంజ్‌కు 12 మంది
- ఆర్టీజీఎస్ సెంటర్ నుండి రెండురోజులు నిరంతర సమీక్ష
- ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన అధికారులతో సమన్వయం
- మంత్రి లోకేష్ క్రైసిస్ మేనేజ్‌మెంట్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసలు


- వివరాలు 3లో...





నేపాల్ నుంచి వచ్చిన వారికి విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

# మీరే.. నా కొత్త టీం!



- ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లదే కీలక పాత్ర
- నా ఆలోచనలు అందుకుని బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వండి
- సీఎం అంటే కామన్‌మ్యాన్ అంటున్నా... మీరూ పాటించాలి
- అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలోనూ స్పందించాలి
- ఫేక్ ప్రచారాలు పెను సవాల్... రియల్ టైంలో చెక్ పెట్టండి
- జిల్లాల కొత్త కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శనం

4



## సమర్థ నిర్వహణతోనే
# నీటి భద్రత



- ఈ ఏడాది వర్షాలు తగ్గినా నీటి సమస్య రానివ్వలేదు
- రెండేళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తికావాలి
- ప్రాధాన్యంతో శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు
- భూగర్భ జలాల నమోదుకు 3 నెలల్లో కొత్త సెన్సార్లు
- జలవనరుల శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

- వివరాలు 2లో...

## 17 నుంచి మహిళలకు ప్రత్యేక వైద్యశిబిరాలు

- దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు
- ఇండోర్‌లో ప్రారంభించనున్న ప్రధాని
- విశాఖలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ ఆదేశాలు

8

## మనుషులు మాట్లాడే భాషేనా..?

- జగన్‌రెడ్డి పొలిటికల్ లీడరా..స్ట్రీట్ ఫైటరా?
- దూకి చావమంటారా సంస్కారం ఉందా?
- తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి ఎదుటివారిని గౌరవిస్తారనుకుంటే కలే
- ఎన్ని శాపనార్థాలు పెట్టినా సీఎం కాలేరు
- ప్రజలు ఛీకొడుతున్నారు..తెలుసుకోండి
- హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

9

## ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వ బలం



- అనంతపురం "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ గ్రాండ్ సక్సెస్
- ఫేక్ ప్రచారాలు తప్ప జగన్‌కు మరో అజెండా లేదు
- సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి.. ఇదే కూటమి ప్రభుత్వ మంత్రం
- చంద్రబాబు విజన్‌తో ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురం
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

2

## అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?



- జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు
- యూరియాపై చెప్పేవన్నీ అసత్యాలే
- మెడికల్ కాలేజీలపై మతిలేని మాటలు
- బెంగులూరు నుంచి వారానికోసారు రాష్ట్రానికి
- అబద్ధాలు వల్లెవేసి తిరుగుపయనం
- జగన్‌రెడ్డి తీరుపై ఎద్దేవా
- నేపాల్లో చిక్కుకున్న తెలుగుప్రజల తరలింపులో మంత్రి లోకేష్ కృషికి అభినందనలు

6

## డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం

- కారణాలపై అన్ని రకాలుగా దృష్టి పెట్టాం
- అధికారులు తక్షణమే స్పందించారు
- ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉంది
- నీటిలో ఏ లోపం లేదు..రెండోసారి పరీక్షలు
- ఆర్ఆర్‌పేటలో మినరల్ వాటర్ సరఫరాకు చర్యలు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

8

## అన్నదాతలను పావులుగా వాడుకుంటారా?

7

- యూరియాతో రాజకీయాలా.. సిగ్గులేదా?
- వాస్తవాలు దాచిపెట్టి దుష్ప్రచారం చేస్తారా?
- మీ కుటిల స్వభావాన్ని ప్రజలు గమనిస్తున్నారు
- రైతు సంక్షేమమే కూటమి తొలి ప్రాధాన్యం
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

# సమర్ధ నిర్వహణతోనే నీటి భద్రత

- ఈ ఏడాది వర్షాలు తగ్గినా నీటి సమస్య రానివ్వలేదు
- రెండేళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తికావాలి
- ప్రాధాన్యంతో శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు
- భూగర్భ జలాల నమోదుకు 3 నెలల్లో కొత్త సెన్సార్లు
- జలవనరుల శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి తలెత్తకూడదని... అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాలనుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్ధ నీటి నిర్వహణతోనే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు... తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### ప్రస్తుతం 1,031 టీఎంసీ నీటి నిల్వలు

రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీ నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా.. ఇప్పటివరకు 1,031టీఎంసీ నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్నతరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరిస్తూ.. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతంమేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతంమేర నీటి నిల్వలు ఉన్నాయన్నారు. సోమశిల, కండలేరు, బ్రహ్మంసాగర్ నింపే విషయంలో సమస్యలను పరిష్కరించాలని సీఎం అన్నారు.

### 38,457 చెరువులు నింపేలా చర్యలు

రాష్ట్రంలో 38,457 చెరువులకు గాను... 32,642 చెరువులను ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 497 చెరువులకుగాను 51 చెరువులు పూర్తిగా నిండాయని అధికారులు తెలిపారు. అన్ని చెరువులు వీలైనంత త్వరగా నింపగలిగితే హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 89,117 ఎకరాలకు సాగునీరుఅందించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే రూ.6,518 కోట్ల వ్యయమయ్యే ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిద్వారా 2,81,139 ఎకరాలకు కొత్తగా సాగునీరు ఇవ్వడంతో పాటు, 3,38,326 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యపడుతుందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్ట్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్ట్, గాలేరు నగరి సుజల స్రవంతి పనుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. గాలేరు నగరి సుజల స్రవంతి 108 కి.మీ.మేర పూర్తి చేసి కడప వరకు జలాలు తీసుకువెళ్లేలా, పనులు నిలిచినచోట్ల మళ్లీ టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. రూ.1,686 కోట్లతో చేపట్టిన శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు, ఎస్కేప్ చానల్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశిస్తూ.. పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

### ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.2 వేల కోట్లు

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయండి. ఇందుకోసం ఈ ఏడాది వెయ్యి కోట్లు, వచ్చే ఏడాది మరో వెయ్యి కోట్లు ఇస్తాం. అటు పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్... ఇటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి.. ఇలా రెండువైపులా పంపులతో విశాఖ నగరానికి ప్రాజెక్టులు విస్తరించాలి. వంశధార, నాగావళి, చంపావతి అనుసంధానం చేస్తూ ఈ ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లు నింపడం ద్వారా ఉత్తరాంధ్రలో వాటర్ నెట్వర్క్ ఏర్పాటు చేయాలి. ఇది ఉత్తరాంధ్ర నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. ఏలేరు పూర్తిగా నింపాలి. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని తరలించడానికి ఏలేరు ఎంతో కీలక'మని చంద్రబాబు పేర్కొన్నారు.

### ముందుగా వెలికపూడిసెల ఫేజ్ 1 పనులు

హెడ్ వర్క్స్ విన్నా.. వెలికపూడిసెల ఫేజ్-1లో మిగిలిన అన్ని పనులు పూర్తి చేసి 24,900 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు సిద్ధం చేయాలని సీఎం అధికారులకు చెప్పారు. అలాగే ఫేజ్-2 పనులకు సంబంధించి అటవీ, పర్యావరణ అనుమతులు వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సాధించాలని ఆదేశించారు. రెండు దశలు పూర్తి చేయడానికి రూ.1,925 కోట్ల వ్యయం కానుండగా, 84,281 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. గతేడాదికన్నా ఈ ఏడాది రాష్ట్రంలో 1.25 మీటర్లమేర భూగర్భజలాలు పెరిగాయి. సెప్టెంబర్ 1నాటికి సగటు భూగర్భజలాలు 8.43 మీటర్లుగా ఉన్నాయి. భూగర్భజలాలు 8 మీటర్ల కంటే దిగువకు ఉన్న 7,762 గ్రామాల్లో వాటి పెంపునకు ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్‌ల నిర్మాణంవంటి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అలాగే భూగర్భ జలాల సమాచారం రియల్ టైమ్‌లో స్పష్టంగా తెలుసుకునేందుకు వచ్చే 3 నెలల్లో కొత్త సెన్సర్ల ఏర్పాటు పూర్తిచేయాలని నిర్దేశించారు. సమీక్షా సమావేశంలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుతోపాటు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీ కరుణకు అభినందనలు

**మంత్రి లోకేష్ టీంను అభినందించిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): హింసాత్మక సంఘటనల మధ్య చిక్కుకున్న నేపాల్‌లోని తెలుగు ప్రజలను సురక్షితంగా వారి వారి కుటుంబాల వద్దకు చేర్చడంలో బాధ్యతతో కూడిన కరుణతో వ్యవహరించిన మంత్రి నారా లోకేష్ బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. తెలుగు ప్రజలు గమ్యస్థానాలకు చేరుకున్నారన్న సమాచారంతో సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. 'తెలుగు ప్రజలను సురక్షితంగా వారి కుటుంబాల వద్దకు చేర్చే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం సత్వర, వేగవంతమైన సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు. ఐటీ మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి అనిత, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఆర్టీజీఎస్, ఎన్నార్టీ బృందాలు, ఏపీ భవన్ సిబ్బందికి అభినందనలు. మన ప్రజల సురక్షితమైన పునరావాసం కోసం మీరు ప్రదర్శించిన అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర ప్రతిస్పందన, కరుణాపూరిత విధానానికి అభినందనలు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వ బలం

- అనంతపురం "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ గ్రాండ్ సక్సెస్
- ఫేక్ ప్రచారాలు తప్ప జగన్‌కు మరో అజెండా లేదు
- సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి.. ఇదే కూటమి ప్రభుత్వ మంత్రం
- చంద్రబాబు విజన్‌తో ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురం
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అనంతపురం (చైతన్యరథం): అనంతపురంలో జరిగిన "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ అంచనాలకు మించి విజయవంతం అయిందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. తొలి ఏడాదిలోనే హామీల అమలు, సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని పల్లా ఉద్ఘాటించారు. ప్రభుత్వంపై విశ్వాసంతో లక్షలాది ప్రజలు స్వచ్ఛందంగా అనంతపురం సభకు తరలివచ్చారన్నారు. అనంతపురంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సభతో అనంతపురం, రాయలసీమ భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కొత్త దిశా నిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. రాజమండ్రిలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో 90% అమలు చేసి, ప్రజల ముందుకు రావడం గర్వకారణం.. అందుకే ఈ సభ కేవలం సూపర్ సిక్స్ కాదు, నిజంగా సూపర్ హిట్ సభ" అని ఆయన అన్నారు. జగన్ తన పాలన ఐదేళ్లలో ప్రజల్లోకి రాలేదు. అధికారం పోయాక ఇంట్లో కూర్చొని సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారాలు చేయడం తప్ప ఆయనకు మరే అజెండా లేదు. మూడు రాజధానులంటూ అబద్ధపు హామీలు ఇచ్చి ఒక్క రాజధాని కూడా ఏర్పాటు చేయలేదు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం అవుతోందని గగ్గోలు పెడుతూనే కేంద్రం నుండి ఒక్క రూపాయి తెచ్చుకోలేకపోయారు. కానీ కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో రూ.14 వేల కోట్లు తెచ్చి, విశాఖ స్టీల్ ప్లాంట్ ను 80% సామర్థ్యంతో నడుస్తున్న స్థితికి తీసుకువచ్చింది. అమరావతి, రాయలసీమ, ఉత్తరాంధ్రపై జగన్ ఫేక్ ప్రచారాలు మాత్రమే చేస్తున్నారని పల్లా విమర్శించారు.

ఎన్టీఆర్ వేసిన బీజాలు, చంద్రబాబు హయాంలో ఫలితాలు ఇచ్చాయి. డ్రిప్ ఇరిగేషన్‌తో అనంతపురం హార్టికల్చర్ హబ్ అయింది. చంద్రబాబు విజన్‌తో కియా మోటార్స్ రాకతో అనంతపురం ఆటోమొబైల్ హబ్‌గా మారింది. ఇప్పుడు అదే విజన్ తో దేశం గర్వించే ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురాన్ని తీర్చిదిద్దుతామని పల్లా ఉద్ఘాటించారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ అనేది చంద్రబాబు మానస పుత్రిక. దీని ద్వారా 3,850 క్యూసెక్కుల నీటిని అనంతపురం జిల్లాకు తేవగలిగాం. జీడిపల్లి, భైరవానితిప్ప వంటి అనేక ప్రాజెక్టుల ద్వారా వేల ఎకరాలు సాగులోకి వచ్చాయి. ఇవన్నీ రాయలసీమ భవిష్యత్తు కోసం పునాదులుగా పల్లా అభివర్ణించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాయలసీమకు కేంద్ర సంస్థలు వస్తున్నాయి. పవన్ కళ్యాణ్ అండ, కేంద్ర సహకారం, చంద్రబాబు అనుభవం ఇవన్నీ రాయలసీమ పునరుద్ధరణకు బలమైన ఆధారాలుగా పల్లా స్పష్టం చేశారు.

# ఆపద్బాంధవుడు లోకేష్!

- తెలుగువారికి కష్టం వస్తే అరక్షణం ఆగడు
- యువనేత చొరవ.. నేపాల్లో చిక్కుకున్న రాష్ట్రవాసులందరూ స్వస్థలాలకు
- సంక్షోభ సమయంలో తక్షణ స్పందన
- ప్రత్యేక విమానాలు, వాహనాలు ఏర్పాటు
- ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి 144 మంది
- బీహార్ సరిహద్దు ద్వారా భారత్‌లోకి 22 మంది
- సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా దేశ సరిహద్దులోని నేపాల్ గంజ్‌కు 12 మంది
- ఆర్టీజీఎస్ సెంటర్ నుండి రెండురోజులు నిరంతర సమీక్ష
- ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన అధికారులతో సమన్వయం
- మంత్రి లోకేష్ క్రైసిస్ మేనేజ్‌మెంట్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): నేపాల్ దేశంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక చొరవ ఫలించింది. చిక్కుకున్న వారందరూ గురువారం ఏపీకి చేరుకున్నారు. అక్కడ చిక్కుకున్న ఏపీ ప్రజల కోసం నారా లోకేష్ తక్షణమే స్పందించి వారితో సమన్వయం చేసుకున్నారు. అందర్నీ ఒక చోటికి చేర్చి వారి కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి విశాఖ, రేణిగుంట విమానాశ్రయాలకు చేర్చారు. అక్కడనుండి తిరిగి వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు మంత్రి లోకేష్ అప్పగించారు. అందుకు తగ్గ వాహనాలు, ఇతర సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. నేపాల్‌లో చిక్కుకున్న వారు రాష్ట్రానికి సురక్షితంగా తిరిగివచ్చి ఇళ్ళకి చేరే వరకూ సంబంధిత అధికారులు అంతా అలెర్ట్‌గా ఉండాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న ప్రతి తెలుగువారిని రక్షించేవరకు హెల్ప్ లైన్ సెంటర్ కొనసాగనుంది.

## సంక్షోభంలో చురుకుగా..

నేపాల్‌లో కొనసాగుతున్న అశాంతి మధ్య చిక్కుకున్న తెలుగు పౌరులను తిరిగి తీసుకురావడానికి మంత్రి లోకేష్ ప్రత్యక్ష బాధ్యత తీసుకున్న విషయం తెలిసిందే. బాధితులు.. వారికుటుంబాల సమాచారం, సహాయం పొందడానికి ఏపీ ప్రభుత్వ హెల్ప్‌లైన్ కూడా ప్రారంభించారు. అమరావతిలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగ మంత్రిత్వశాఖ, పౌర విమానయాన అధికారుల సమన్వయంతో వారిని తిరిగి రప్పించేందుకు ప్రయత్నాలు చేశారు. అక్కడ చిక్కుకున్న పౌరులతో నేరుగా మాట్లాడి.. వారికి రక్షణ, భద్రతకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఏపీ పౌరులను నారా లోకేష్ ప్రత్యేక విమానంలో సురక్షితంగా ఏపీకి తీసుకొచ్చారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది నేపాల్‌లోని కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 104 మంది కాగా ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. విమానంలో ప్రయాణికులు జయహో చంద్రబాబు, జయహో నారా లోకేష్ నినాదాలతో హోరెత్తించారు. తమను సురక్షితంగా తీసుకొచ్చినందుకు.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమను సురక్షితంగా తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని ఈ విమానం ఏర్పాటు చేశారంటూ చేతులెత్తి నమస్కరించారు. అనంతరం జై చంద్రబాబు, జై నారా లోకేష్ అంటూ నినాదాలు చేశారు. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు.. ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు,వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలితకుమారి, కలెక్టర్ ఎం.ఎన్‌హరేందిరప్రసాద్,పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, పలువురు అధికారులు స్వాగతం పలికారు.

ఉత్తరాంధ్రకు చెందిన వారిని విశాఖలో దింపిన అనంతరం ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మందితో ప్రత్యేక విమానం విశాఖ నుంచి రేణిగుంట చేరుకుంది. అక్కడ నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లో వారంతా స్వస్థలాలకు చేరుకున్నారు.

## వివిధ మార్గాల ద్వారా..

వివిధ గ్రూపులుగా నేపాల్ లోని 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు చిక్కుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చి.. వారిని స్వస్థలాలకు చేర్చేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసింది. వీరంతా ఖాట్మాండు, హేటౌడా, పోక్రా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నారు. మంత్రి లోకేష్ ప్రయత్నాలు ఫలించి నేపాల్ లోని హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది తెలుగువారు బీహార్ సరిహద్దు ద్వారా భారతదేశంలోకి ప్రవేశించారు. అటు నేపాల్‌లోని సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని భారత సరిహద్దులోని నేపాల్ గంజ్‌కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించారు. లక్నో నుంచి ప్రత్యేక విమానంలో వీరు హైదరాబాద్ చేరుకున్నారు. 144 మందిని ప్రత్యేక విమానంలో విశాఖ, రేణిగుంట విమానాశ్రయాలకు చేర్చారు. నేపాల్‌లో చిక్కుకున్న ప్రతి తెలుగువ్యక్తిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చే బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్‌కు ఈ సందర్భంగా ఏపీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

## నిరంతర సమీక్ష

గత రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్రానికి చెందిన మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఏపీ వాసులకు అవసరమైన ఆహారం, నీరు, ఇతర సౌకర్యాల కల్పించేలా అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాటు చేసిన అత్యవసర హెల్ప్ లైన్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించారు. ప్రత్యేక విమానాల కోసం పౌర విమానాయాన మంత్రిత్వ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపారు.

ఆర్‌టీజీఎస్ వార్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ బుధ, గురువారాల్లో నిర్వహించిన సమీక్షలో ఢిల్లీ లోని ఏపీ భవన్ ప్రత్యేకాధికారి అర్జా శ్రీకాంత్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, బండిరెడ్డి రాము, సీనియర్ ఐఏఎస్ అధికారులు ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, కాటంనేని భాస్కర్, కృతిక శుక్లా, అజయ్ జైన్, నారాయణ భరత్ గుప్తా, ప్రఖర్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

## చిక్కుకున్నవారికి ముందుగా భరోసా

నేపాల్లో తెలుగు వారు చిక్కుకున్నారని తెలిసిన వెంటనే.. వివిధ మార్గాల ద్వారా మొత్తం ఎంత మంది ఉన్నారో సమాచారం సేకరించారు. వారికి ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్లేలా చేశారు. ఎవరూ కంగారు పడవద్దని.. అందర్నీ సురక్షితంగా ఆంధ్రకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. ఇంటర్నెట్ ఇతర సదుపాయాలు లేకున్నా.. వారిని ప్రభుత్వం నిరంతరం మానిటర్ చేస్తుందన్న నమ్మకాన్ని కలిగించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలతో కలసి..నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని గుర్తించడంతో పాటు వారిని వీలైనంత త్వరగా.. భారత భూభాగంలోకి తెచ్చేందుకు సన్నాహాలు చేశారు. చాలా మందిని బుధవారం అర్ధరాత్రి సమయానికే బీహార్‌లోకి తీసుకు వచ్చారు. ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా..భయపడకుండా.. వారిని భారత భూభాగంలోకి తెచ్చి.. అక్కడినుంచి ఏపీకి తీసుకువచ్చారు.

## ఆర్టీజీఎస్ ద్వారా పర్యవేక్షణ

ఏపీ ప్రభుత్వానికి ఉన్న అతి పెద్ద అడ్వాంటేజ్ ఆర్టీజీఎస్. ఎలాంటి పరిస్థితుల్లో అయినా.. పక్కా సమాచారంతో.. అక్కడి నుంచి సహాయకార్యక్రమాలను పర్యవేక్షించవచ్చు. మంత్రి లోకేష్..ఈ ఆర్టీజీఎస్ వ్యవస్థను పకడ్బందీగా ఉపయోగించుకున్నారు. వాస్తవానికి దీనిపై అధికారులకు బాధ్యతలు అప్పగించి లోకేష్ బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమానికి వెళ్లిపోవచ్చు. అయితే కూటమి సభలో తాను పాల్గొనడం కన్నా.. నేపాల్‌లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేందుకే ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. సీఎం చంద్రబాబు సూచనలతో అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రంలోనే రెండు రోజులు గడిపిన మంత్రి లోకేష్, నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారితో ముఖాముఖి ఆన్‌లైన్‌లో చర్చించారు. తిరిగి తీసుకువస్తామని భరోసా కల్పించారు. చేసి చూపించారు. సంక్షోభ సమయాల్లోనూ వెనుకడుగు వేయకుండా నాయకత్వం వహించగల సామర్థ్యాన్ని మంత్రి లోకేష్ మరోసారి నిరూపించుకున్నారు.

## సాయంలో ఎప్పుడూ ముందే..

తెలుగువారి సంక్షేమం కోసం ఎప్పటికీ మొదటి స్థానంలో నిలబడే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మరోసారి తన తక్షణ స్పందనా సామర్థ్యాన్ని ప్రదర్శించినట్లయింది. ఇప్పుడే కాదు.. గతంలోనూ వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో ఉత్తరాఖండ్, సిమ్లా వంటి ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని కూడా ప్రత్యేక విమానాల్లో తీసుకు వచ్చిన చరిత్ర టీడీపీకి ఉంది. 2014లో ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో సిమ్లాలో బియాస్ నదిలో విద్యార్థుల గల్లంతు అయిన ఘటనలోనూ టీడీపీ చురుగ్గా స్పందించి బాధితులకు అండగా నిలిచింది. అధికారంలో లేనప్పుడు కూడా.. పార్టీ సానుభూతిపరుల సాయంతో.. బాధితులకు అండగా నిలిచింది.

## దేశవ్యాప్తంగా ప్రశంసలు

నారా లోకేష్ చేసిన ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి. సమస్య వచ్చినప్పుడు కంగారు పడిపోకుండా.. దానిని నిశితంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను ఎంపిక చేసుకుని.. వాటిలో బెస్ట్ ఆప్షన్ ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం క్రైసిస్ మెనేజ్‌మెంట్. ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ అత్యుత్తమ పరిణితి ప్రదర్శించారు. నేపాల్ సంక్షోభంలో తెలుగు వాళ్లు చిక్కుకున్నారని తెలిసిన వెంటనే, సహాయం కోసం వారు ఎదురు చూస్తున్నారని తెలిసిన మరుక్షణం ఆయన రంగంలోకి దిగిపోయారు. ఇరవై నాలుగు గంటల్లో వారిని సురక్షితంగా ఏపీకి తీసుకువచ్చారు.







- ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లదే కీలక పాత్ర
- నా ఆలోచనలు అందుకుని బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వండి
- సీఎం అంటే కామన్‌మ్యాన్ అంటున్నా... మీరూ పాటించాలి
- అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలోనూ స్పందించాలి
- ఫేక్ ప్రచారాలు పెను సవాల్... రియల్ టైంలో చెక్ పెట్టండి
- జిల్లాల కొత్త కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శనం

# మీరే.. నా కొత్త టీం!



అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమర్థవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశానిర్దేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను. నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి... బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వండని సూచించారు. సీఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా... మీరూ అదే పాటించండి. ప్రజలకు అందుబాటులో ఉండండి. నిత్యం వారితో మమేకమవ్వండి. అన్నింటికీ రూల్స్ కాదు, మానవీయ కోణంలోనూ పనిచేయాలి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి

కలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సీఎం మాట్లాడుతూ "నేను 1995లో మొదటిసారి సీఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 ఏళ్లు సీఎంగా ఉన్నాను. ఎంతోమంది అధికారులను నియమించాను. చాలామందితో పనిచేయించుకున్నాను. అయితే ఈసారి కలెక్టర్లకు పోస్టింగ్‌ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణముంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరముంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీ పనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు చాలా ధృడంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్‌వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించే వాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగులకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతమైంది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తువున్నా అధికారులకంటే ముందు నేను వెళ్లేవాడిని. తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్‌హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందుగా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యలవల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుందనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వంగా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి. అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మతఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకుస్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు గుర్తు చేసకుంటూనే.. కొత్త కలెక్టర్లకు మార్గదర్శనం చేశారు.


## మీరే నాం టీమ్

"కలెక్టర్‌గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్రస్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్‌కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్‌లో ఒక అధికారి ఉండే వారు. ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు. ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు.... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు.... క్షేత్రస్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే... మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను. మీరు బెస్ట్ పెర్ఫార్మెన్స్ చూపాలి. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా..... ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి... ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి. నేను తప్పు చేయమని చెప్పను. పొలిటికల్ గవర్నెన్స్ అంటే తప్పు చేయమని కాదు. కలిసి పనిచేయమని. ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం వారికి ఇవ్వండి. పొలిటికల్ గవర్నెన్స్ చేసిన సమయంలో నేను ఓడిపోలేదు. ఎక్కువ బ్యూరోక్రటిక్ గవర్నెన్స్ చేసినప్పుడే రాజకీయంగా నష్టపోయాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఇతర జిల్లాలతో పోటీ పడండి

"మీ నిర్ణయాలు క్రియేటివ్‌గా,ఇన్నోవేటివ్‌గా ఉండాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి. ప్రతి దానికీ డబ్బులు లేవని కూర్చుంటే పనవ్వదు. నేను అన్ని రాష్ట్రాలకంటే ఏపీ నెంబర్ 1గా ఉండాలని అందరితో పోటీ పడుతుంటా. మీరూ అన్ని జిల్లాల కంటే ముందుండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలనే కసి,పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్‌లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి. లేకపోతే అసత్యాలే నిజమని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు. కామన్ మ్యాన్‌గా ఉండాలి" అని సీఎం చంద్రబాబు ఉద్బోధించారు.

---



## ఢిల్లీవెళ్లిన ముఖ్యమంత్రి

**నేటి ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకారానికి హాజరు**

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లారు. గన్నవరం విమానాశ్రయం నుంచి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీకి బయలు దేరారు.నేడు ఢిల్లీలో ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ భాగస్వామ్యపక్ష ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారు. కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు.

# బడుగుల మనిషి చంద్రబాబు

**గీత కులాల సీరియల్ నెం.4 సవరణపట్ల ధన్యవాదాలు: కార్మిక మంత్రి వాసంశెట్టి**

అమరావతి (చైతన్య రథం): బీసీ-బీ జాబితాలో గీత కులాల సీరియల్ నెం.4ను ప్రభుత్వం సవరించటం పట్ల రాష్ట్ర కార్మిక సంక్షేమం, వైద్య బీమా, ఫ్యాక్టరీల మంత్రి వాసంశెట్టి శుభాష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ-బీ జాబితాలో గీత కులాలు సీరియల్ నెం.4కు సవరణ చేయాలని సీఎంకు మంత్రి వాసంశెట్టి కొద్దిరోజుల క్రితం వినతిపత్రం సమర్పించారు.

మంత్రి వినతిమేరకు ప్రభుత్వం గురువారం గజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. సవరణ ద్వారా గీత కులాలకు చెందిన వ్యక్తులుకు జారీ చేసే కుల ధ్రువీకరణ పత్రాలలో సంబంధించిన కులం పేరు మాత్రమే రాయాలి. కులం పేరుకు ముందు గౌడ్ అనే పదాన్ని రాయకూడదని ప్రభుత్వం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది.

దీనికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి కుల ధ్రువీ కరణ పత్రాలు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఉత్తర్వులు పట్ల గీత కులాలలో ఉన్న వివిధ వర్గాలుకు మేలు జరుగుతుందిని మంత్రి శుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యను తెలియచేసిన వెంటనే ముఖ్యమంత్రి స్పందించి ఉత్తర్వులు జారీ చేయడం సంతోషం కలిగించిందని, గీత కులాలకు చెందిన వివిధ వర్గాలు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని సుభాష్ పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలపట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవు తుందని, ఇప్పటికైనా ప్రతిపక్షాలు బీసీలపట్ల ఉండే కపట ప్రేమ మానుకొని బుద్ధి తెచ్చుకోవాలని, బీసీల అభివృద్ధిలో, రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రతిపక్షాలకు సుభాష్ సూచించారు. బీసీలపట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి తాజా జీవో ద్వారా నిరూపతమైందని కార్మిక మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారు.



# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం
- మా ప్రభుత్వంపై చేసే ఆరోపణలపై చర్చిద్దాం
- ఎంత సమయం కావాలంటే అంతసేపు మైక్ ఇస్తాం
- జగన్ అసెంబ్లీకి రావాలి



పెనుకొండ (చైతన్యరథం) : అబద్ధాల మీద అబద్ధాలు చెప్పడం జగన్‌కు అలవాటేనని, ఆయన అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత విమర్శించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు ఎన్నో స్కామ్ లకు పాల్పడ్డారని, ఆ అవినీతి పరులకు త్వరలో చట్టపరంగా తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభను విజయవంతం చేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని తన క్యాంపు ఆఫీసులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి నాయకులతో మంత్రి సవిత పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం 15 నెలల పాలన విజయాలను వివరించేందుకు అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ భారీ స్థాయిలో విజయవంతమైందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి కూటమి శ్రేణులతో పాటు ప్రజలు అంచనాలకు మించి తరలొచ్చారన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన వారందరికీ ఆమె పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఉచిత ఇసుక అమలు చేస్తున్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నారు. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం నిధులు అందజేశామన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసి, మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించి, 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశామని, తొలి విడతగా రైతులకు రూ.7 వేలు చొప్పున అందజేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ అందజేస్తున్నామన్నారు. రాజధాని అమరావతి, పోలవరం సాగునీటి ప్రాజెక్టు పనులను వేగంతంగా నిర్వహిస్తున్నామన్నారు. 15 నెలల కాలంలో రూ.10 లక్షల కోట్లకు పైగా విలువైన పెట్టుబడులను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల విస్తృతంగా నిర్మిస్తున్నామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్**

అనంతపురం సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయవంతం కావడంతో జగన్‌కు మైండ్ బ్లాంక్ అయ్యిందని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. కడపలో నిర్వహించిన మహానాడు, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఓటమి, ఇప్పుడు సూపర్ సిక్స్ సభ విజయవంతం కావడంతో జగన్‌కు కడుపుమంటగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏమంచి పని చేసినా, విషం కక్కడం ఆయనకు అలవాటుగా మారిపోయిందన్నారు. 2019 ఎన్నికల ముందు అమరావతికి జై కొట్టాడని, గెలిచిన తరవాత మూడు ముక్కలాటకు దిగాడని జగన్ పై మండిపడ్డారు. సీపీఎస్ ఉద్యోగులను, మహిళలను, అన్ని వర్గాల ప్రజలను తన అబద్ధపు మాటలతో మోసగించాడన్నారు. అబద్ధాల మీద అబద్ధాలు ఆడడంలో జగన్ దిట్ట అని, ఆయన అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు.

**మైక్ ఇస్తాం.. అసెంబ్లీకి రా...**

కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ప్రతి ఆరోపణపైనా అసెంబ్లీలో చర్చిద్దామని జగన్‌కు మంత్రి సవిత సవాల్ విసిరారు. నీలి మీడియాలో తప్పుడు రాతలు రాయడం కాదని, ఎంత సమయం కావాలంటే అంత సమయం మైక్ ఇస్తామని, అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని పిలుపునిచ్చారు. అసెంబ్లీ వేదికగా తమ నేతల మహిళలను జగన్ కించపరిచాడని, తాము మాత్రం గౌరవప్రదంగా సభలో మాట్లాడతామని భరోసా ఇచ్చారు.

**అవినీతిపరులకు త్వరలో తగిన బుద్ధి చెబుతాం**

అయిదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు వివిధ స్కామ్ ల్లో ఇరుక్కున్నారని, వారందరికీ త్వరలో చట్టపరంగా తగిన బుద్ధి చెబుతామని మంత్రి సవిత హెచ్చరించారు. వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై చట్టం తన పని తాను చేసుకుంటోందన్నారు. దోచుకోవడం, దాచుకోవడం వైసీపీ నాయకుల లక్ష్యమైతే, రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమని వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కృషి ప్రశంసనీయం

**- మంత్రి కొల్లు రవీంద్ర**

అమరావతి (చైతన్యరథం): నేపాల్లో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు చేర్చేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషి ప్రశంసనీయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. తెలుగువారికి ఎక్కడ ఎలాంటి ఆపద కలిగినా ఆదుకునేందుకు టీడీపీ ముందుంటుందనే విషయం మరోసారి రుజువయిందన్నారు. ప్రతిష్ఠాత్మకమైన సూపర్ సిక్స్..సూపర్ హిట్ సభను కూడా కాదని మంత్రి లోకేష్ ప్రజా రక్షణ బాధ్యతలో నిమగ్నమయ్యారన్నారు. రెండు రోజులుగా రేయింబవళ్ళు నారా లోకేష్ చేసిన కృషితో ఇప్పటికే రెండు వందల మంది స్వస్థలాలకు చేరుకున్నారన్నారు. తెలుగు ప్రజలకు కష్టం వస్తే క్షణం కూడా ఆలోచించని నాయకత్వం టీడీపీకి సొంతం అన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా టీడీపీ అజెండా తెలుగు ప్రజల సంక్షేమమే అని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

## లోకేష్ చొరవ భేష్

**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్యరథం): ఆపదలో ఉన్న తెలుగువారిని ఆదుకోవడంలో తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబు నాయుడులా మంత్రి లోకేష్ ఎప్పుడూ ముందే ఉంటారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తెలుగు వారికి ఎక్కడ ఏ కష్టం వచ్చినా మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారన్నారు.. నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగువారిని స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు లోకేష్ చేసిన కృషి మాటల్లో చెప్పలేనిదన్నారు. నేపాల్లో చిక్కుకున్న తెలుగువారి కోసం అనంతపురం పర్యటన రద్దు చేసుకుని మరీ రెండ్రోజుల నుంచి రియల్ టైం గవర్నెన్స్ ద్వారా లోకేష్ వారి యోగక్షేమాల్ని పర్యవేక్షించారు.. ఇది తెలుగు ప్రజల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం. నేపాల్ లో తెలుగు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జగన్ కనీసం స్పందించలేదు. జగన్‌కి ఎప్పుడూ ప్రతిపక్ష హోదా లేదన్న బాధే తప్ప ప్రజల బాధలు పట్టవని ఒక ప్రకటనలో అని మంత్రి డా.స్వామి విమర్శించారు.

### తెలుగువారికి ఎక్కడ కష్టం వస్తే.. అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుంది


- నేపాల్‌లో చిక్కుకున్న వారి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి అమోఘం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం (చైతన్యరథం): ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగువారికి ఎక్కడ ఏ కష్టమొచ్చినా మేమున్నామంటూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నేపాల్లో చోటు చేసుకున్న రాజకీయ సంక్షోభం, ఇతర కారణాల వల్ల అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారందరినీ క్షేమంగా తిరిగి తీసు కొచ్చేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్‌లు విశేషమైన కృషి చేశారని కొనియాడారు. నేపాల్లో ఇరుక్కున్న రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకున్న మంత్రి లోకేష్ అనంతపురం జిల్లా పర్యటన రద్దు చేసుకుని పూర్తిస్థాయిలో పూర్తి సమయాన్ని వెచ్చించి తెలుగువారు క్షేమంగా తిరిగి వచ్చేందుకు కృషి చేశారన్నారు. వెంటనే బాధితులతో మాట్లాడి రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్‌ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి చర్యలు వేగవంతం చేశారన్నారు. అలాగే ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతోనూ నిరంతం సంప్రదింపులు జరిపి ఏపీ వాసులను స్వస్థలాలకు చేర్చారన్నారు.

### ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై

## విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలి

- ఆరోగ్య బీమా పథకాల్లో వయస్సు పరిమితి తొలగించాలి
- వృద్ధ మహిళలకు ప్రత్యేక రాయితీలు, సులభ వడ్డీతో రుణాలు
- కేంద్రానికి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచన
- వికసిత్ భారత్‌పై కేంద్రమంత్రి వీరేంద్రకుమార్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలని కేంద్రానికి రాష్ట్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి సూచించారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన వికసిత్ భారత్ 2027 వీడియో కాన్ఫరెన్స్ సమావేశం గురువారం జరిగింది. వెలగపూడి సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి స్వామి ఈ కింది అంశాలు ప్రస్తావించారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలి. ఆరోగ్య బీమా పథకాలలో వయస్సు పరిమితి తొలగించాలి. వయో వందన హెల్త్ ఇన్సూరెన్స్ అర్హత వయస్సును 70 ఏళ్ల నుండి 60 ఏళ్లకు తగ్గించాలి. వృద్ధ మహిళలకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలి. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు పాఠ్యాంశం ప్రవేశపెట్టాలి. డీ-అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి వేతనాలు నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందితో సమానంగా పెంచాలి. పాఠశాలలు, కళాశాలల్లో జెండర్ సెన్సిటైజేషన్ మాడ్యూల్స్ ప్రవేశపెట్టాలి. విద్య, ఉపాధి, వ్యాపారరంగాలలో ట్రాన్స్‌జెండర్స్‌కి సహాయం అందించాలని సమావేశంలో మంత్రి స్వామి సూచించారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమశాఖ మంత్రులు పాల్గొన్నారు.

### 12 జిల్లాలకు

## కొత్త కలెక్టర్లు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 12 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు.

**కొత్త కలెక్టర్ల వివరాలు**

పార్వతీపురం మన్యం: ప్రభాకర్‌రెడ్డి
విజయనగరం: రామసుందర్‌రెడ్డి
తూర్పుగోదావరి: కీర్తి చేకూరి
గుంటూరు: తమీమ్ అన్సారియా
పల్నాడు: కృతిక శుక్లా
బాపట్ల: వినోద్ కుమార్
ప్రకాశం: రాజాబాబు
నెల్లూరు: హిమాన్షు శుక్లా
అన్నమయ్య: నిశాంత్ కుమార్
కర్నూలు: ఎ.సిరి
అనంతపురం: ఆనంద్
సత్యసాయి: శ్యాంప్రసాద్



ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు.

## విశాఖ విమానాశ్రయంలో తెలుగు ప్రజలకు పల్లా ఆత్మీయ స్వాగతం

విశాఖపట్నం (చైతన్యరథం): నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న ఏపీ ప్రజలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

ఖాట్మండూ నుంచి విశాఖ వచ్చిన తెలుగు ప్రజలకు ఆత్మీయ స్వాగతం పలకాలనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలమేరకు అనంతపురం నుంచి బయలుదేరి పల్లా విశాఖపట్నం చేరుకున్నారు. ఖాట్మండూ నుంచి వచ్చిన వారిలో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారికి విమాన, విశాఖ పరిసర ప్రాంతాల వారికి కార్లు,క్యాబ్ సదుపాయాలు కల్పించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపించారు.



# అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?

- జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు
- యూరియాపై చెప్పేవన్నీ అసత్యాలే
- మెడికల్ కాలేజీలపై మతిలేని మాటలు
- బెంగళూరు నుంచి వారానికోసారు రాష్ట్రానికి
- అబద్ధాలు వల్లెవేసి తిరుగుపయనం
- జగన్‌రెడ్డి తీరుపై ఎద్దేవా
- నేపాల్లో చిక్కుకున్న తెలుగుప్రజల తరలింపులో మంత్రి లోకేష్ కృషికి అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో రైతులను నిండా ముంచిన జగన్ రెడ్డి నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019-24 మధ్య ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ప్రజలు ఎన్నడు లేని దుస్థితిని అనుభవించారని వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రతిపక్ష హోదా కోసం అడుగుతున్నారని, కానీ అది తాము ఇచ్చేది కాదని, అది ప్రజలు ఇచ్చేదని స్పష్టం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్లు కోల్పోయిన తర్వాత జగన్ పిచ్చి మరింత ముదిరిందని, అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారంలో ఒకరోజు వచ్చి పూర్తిగా అబద్ధాలు చెప్పి, మళ్లీ బెంగళూరు వెళ్లిపోతున్నారని, 16 నెలలుగా ఇదే కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. ఈ అబద్ధాలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తరపున వాస్తవాలను తెలియజేస్తున్నామని వివరించారు. జగన్మోహన్ రెడ్డి బుధవారం మీడియా సమావేశంలో వైద్య కళాశాలలు, రైతుల సమస్యలపై మాట్లాడారని.. అయితే ఈ రెండింటిపైనా ఆయనకు కనీస అవగాహన లేదని మండిపడ్డారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. తమ ప్రభుత్వంలో ఒక్క రైతు కూడా రోడ్లమీదికి రాలేదని నిస్సిగ్గుగా మాట్లాడారని, ఇది విడ్డూరంగా ఉందన్నారు. యూరియా సమస్యపై జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆయన పాలనలో ఎవరికైనా బయటికి వచ్చి మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాలని నిర్ణయించిన తర్వాత రైతులు ఆందోళన చెందారని దీనికి తోడు కొన్ని ఫేక్ మీడియా ఛానెళ్లు, పత్రికలు యూరియా దొరకడం లేదని దుష్ప్రచారం చేశాయన్నారు. అలాగే కొన్ని జిల్లాల్లో అకాల వర్షాల వల్ల, మరికొన్ని జిల్లాల్లో ముందుగా వర్షాలు రావడంతో యూరియాకు డిమాండ్ పెరిగిందని, దీనివల్లే ఒకటి రెండు వారాలు సమస్య ఏర్పడిందని వివరించారు. ఈ సమస్యను భూతద్దంలో చూపించి రైతులు అల్లాడిపోతున్నారని జగన్ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు.

### తప్పుదోవ పట్టించే యత్నం

జగన్‌కు చెందిన సాక్షి పత్రికలో ప్రచురించిన తప్పుడు ఫోటోలు, వీడియోలు చూపిస్తూ రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ప్రయత్నాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం ముందు జాగ్రత్తగా 7.19 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసిందని తెలిపారు. ఇప్పటివరకు 6.41 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేశామని ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని చెప్పారు. సెప్టెంబర్ 22 నాటికి మరో 55,115 మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వస్తున్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి బతుకే అవినీతి, ఆయనది అవినీతి పార్టీ అంటూ విమర్శలు గుప్పించారు. యూరియాలో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, రైతులకు ఇచ్చే దానిపై ఎవరైనా అవినీతి చేస్తారా అని ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70% యూరియా మార్క్‌ఫెడ్ ద్వారా, 30% ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఎక్కడా అధిక ధరలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం వాటిని అధిగమించడానికి కృషి చేస్తోందని వివరించారు. మిర్చి, కొబ్బరి, పొగాకు, టమోటా, ఉల్లి వంటి పంటలకు ధరలు తగ్గినప్పుడు తమ ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలుచేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో మామిడి ధర తగ్గితే ఒక్క మామిడి కాయనైనాకొన్నారా అనిప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉండి ఉల్లి ధరలు పడిపోయినప్పుడు కనీసం సమీక్ష కూడా చేయని జగన్, నిత్యం ప్రజల గురించి, రైతుల గురించి పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించడం దౌర్భాగ్యమని మంత్రి అచ్చెన్నాయుడు తప్పుబట్టారు.

### పునాదులు మాత్రమే..

జగన్ మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వెళ్లారని, కానీ వాటి నిర్మాణాలు పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు తాము పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తే అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని జగన్ బెదిరిస్తున్నారన్నారు. పీపీపీ మోడల్‌లో 50% సీట్లు ప్రభుత్వానికి ఉంటాయని, అయినా జగన్‌కు ఈ విషయం తెలియదా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

### లోకేష్ కృషికి అభినందనలు

అలాగే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడానికి యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న కృషిని అచ్చెన్నాయుడు అభినందించారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభకు ముఖ్య అతిథిగా వెళ్లాల్సిన లోకేష్, తెలుగువారిని రక్షించడమే తన బాధ్యతగా భావించి అమరావతిలోనే ఉండి నిరంతరం కృషి చేశారని చెప్పారు. ఇదే నిజమైన నాయకత్వమని, కేవలం అధికారం ఉంటేనే పనిచేస్తాననే ఆలోచన సరైంది కాదని జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్‌లో వరదల సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఆ సమయంలో చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఉత్తరాఖండ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారిని రక్షించాలని దృఢ సంకల్పం తీసుకున్నారని తెలిపారు. పది మందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి వారిని ఉత్తరాఖండ్‌కు పంపి, అక్కడ చిక్కుకున్న తెలుగువారిని సొంత డబ్బులతో విమానాల్లో సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇది నాయకత్వానికి అసలైన నిదర్శనం అని, కేవలం అధికారం ఉన్నప్పుడే కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే నిజమైన నాయకుడి లక్షణమన్నారు. గత ఎన్నికల్లో 11 ఎమ్మెల్యేలలను మాత్రమే గెలిపించి ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించకుండా, ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు అసెంబ్లీకి రానని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. సెప్టెంబర్ 18 నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని, జగన్ వచ్చి అడిగే ప్రతి ప్రశ్నకు తాను సమాధానం ఇస్తానని సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ సక్సెస్

- అక్కస్సుతోనే జగన్‌రెడ్డి అబద్ధాలు
- నీలి మీడియా కథనాల్లో నిజం లేదు
- వారి పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు
- వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి భ్రష్టు పట్టించారు
- సమాచార మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్‌గా కూటమి ప్రభు త్వం అమలు చేయడం జరిగిందని సమాచార పౌర సంబంధా లు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్- సూపర్ హిట్" సభ విజయవంతం అయింది.. సభా ప్రాంగణా న్ని దాటిపోయి దాదాపు 12 కి.మీ వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండి పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అత్యల్ప కాల వ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుం దుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏ మాత్రం నిజం లేదని తెలిపారు. గురువారం సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో ఆయన మాట్లా డుతూ చంద్రబాబు వయస్సు, అనుభవాన్ని గౌరవించకపోగా శాపనార్థాలు పెట్టే విధంగా జగన్‌రెడ్డి మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమ న్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు పర్చకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు.

### సూపర్‌సిక్స్‌పై జగన్‌రెడ్డి అబద్ధాలు..వాస్తవాలివే..

తమ ప్రభుత్వం ఏ ఒక్క పింఛన్‌ను తొలగించలేదని, గతంలో ఉన్న పింఛన్లనే కొనసాగించిందన్నారు. పింఛన్ల రూపేణా గత ప్రభుత్వం మాసానికి రూ.1400 కోట్లు వెచ్చిస్తే తమ ప్రభుత్వం రూ.2,746 కోట్లను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పొందుతూ భర్తను కోల్పోయిన వితంతువులకు వితంతు పింఛన్లు తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు రూ.13 వేలు ఇస్తామన్న గత ప్రభుత్వం కేవలం రూ.7 వేలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అన్న దాత సుఖీభవ పథకం కింద ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పి తొలి విడత సొమ్మును దాదాపు 47 లక్షల మంది రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందని వివరించారు. ఈ రూ.20 వేలులో రూ.14 వేలు రాష్ట్ర వాటాగా ఇస్తుందని, మిగిలిన రూ.6 వేలను కేంద్ర వాటాగా అందజేయడం జరుగుతుందని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. అమ్మఒడి పథకం కింద గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద కుటుంబంలోని విద్యార్థులు అందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుచున్నదన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం దాదాపు 67 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. హామీ ఇచ్చిన విధంగా దీపం-2 పథకం కింద దాదాపు కోటి మందికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద దాదాపు 2.6 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. ఈ పథకం కింద ప్రతిరోజూ దాదాపు 25 లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇందుకోసం దాదాపు రూ.2 వేల కోట్లను ప్రభుత్వం భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే దాదాపు ఆరేడు లక్షల మందికి ఉద్యోగావకాశాలు కలిగే పరిస్థితులను కల్పించడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,672 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఇప్పటికే దాదాపు 5.50 కోట్లు మందికి ఆకలి తీర్చడం జరిగిందని వివరించారు.

### వైద్య కళాశాలలు..వాస్తవాలు

2022లో 17 వైద్య కళాశాలల నిర్మాణాలను రూ.8,480 కోట్లతో ప్రారంభించామని చెప్పుకున్న గత ప్రభుత్వం కేవలం 7 వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబంధించి మాత్రమే కాంట్రాక్టును కుదుర్చుకోవడం జరిగిందన్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో కేవలం రూ.1282 కోట్లను మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అందులో కూడా రూ.689 కోట్లను బకాయిలు పెట్టారు. ఈ సొమ్మును కూడా నాబార్డు నుంచి అప్పుగా పొంది ప్రభుత్వంపై వడ్డీ భారాన్ని మోపారు. అయితే కూటమి ప్రభుత్వం 1990 నాటి ఆర్థిక సరళీకరణ విధానాన్ని అనుసరిస్తూ ప్రభుత్వంపై, ప్రజలపై, విద్యార్థులపై ఎటువంటి వడ్డీ భారం లేకుండా పీపీపీ విధానంలో ఈ వైద్య కళాశాలల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద కేవలం 4.50 కోట్లకు మాత్రమే ఆరోగ్య సేవలు అందజేస్తే తమ ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద దాదాపు 5.10 కోట్లకు పైబడి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నాం. అదేవిధంగా వేట నిషేధిత సమయంలో మత్స్యకారులకు గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే..తమ ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తోంది. గత ప్రభుత్వం నాయీ బ్రహ్మణులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తే తమ ప్రభుత్వం రూ.25 వేలతో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందజేయడం జరుగుతుంది. నేతన్న నేస్తం కింద చేనేత కార్మికులకు గత ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తే తమ ప్రభుత్వం రూ.24 వేలు ఇవ్వడమే కాకుండా చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందజేయడం జరుగుతుంది. గౌడ కులస్తులకు బార్స్, వైన్ షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు.

# అన్నదాతలను పావులుగా వాడుకుంటారా?

- యూరియాతో రాజకీయాలా.. సిగ్గులేదా?
- వాస్తవాలు దాచిపెట్టి దుష్ప్రచారం చేస్తారా?
- మీ కుటిల స్వభావాన్ని ప్రజలు గమనిస్తున్నారు
- రైతు సంక్షేమమే కూటమి తొలి ప్రాధాన్యం
- కొరత లేకుండా సీఎం స్వయంగా పర్యవేక్షణ
- గతేడాది కంటే 1.04 మెట్రిక్ టన్నుల వినియోగం
- వచ్చే రబీకి ముందస్తుగానే సరఫరాకు ప్రణాళికలు
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లె (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ మే అజెండాగా పనిచేస్తోందని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ప్రతి అంశాన్ని రాజకీయం చేసి ప్రభుత్వంపై బురద జల్లడ మే పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండగా తాడేపల్లి ప్యాలెస్ దాటిరాని జగన్‌రెడ్డి నేడు రైతుల కష్టా లు అంటూ సరికొత్త డ్రామాకు తెరతీస్తున్నారు. అధికారంలో ఉం డగా కనీసం రైతులకు సాగు నీరందించే పంట కాలువల్లో పూడి కలు తీయించని వారు నేడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని మండిపడ్డారు. యూరి యా కేటాయింపులు, సరఫరాపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారంటే కూటమి ప్రభుత్వా నికి రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.. అయితే వైసీపీ నేతలు మాత్రం క్షేత్రస్థాయిలో యూరియా కొరత అంశాన్ని భూతద్దంలో చూపి రైతుల్లో ఆందోళన సృష్టిస్తున్నారు. దీంతో కొంతమంది రైతు లు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేయడం కూడా కృత్రిమ కొరతకు దారితీస్తుందని తెలిపారు. ప్రభుత్వం తొలిరోజు నుంచి యూరియా సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయ త్నం చేస్తోంది. కానీ ఈ అంశాన్ని తమ రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడమే లక్ష్యంగా తన కరపత్రిక, వైసీపీ సోషల్ మీడియాలో ఆ పార్టీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమె త్తారు.

### గతేడాది కంటే అదనంగా 1.04 మెట్రిక్ టన్నులు

రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్‌కే 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం కేటాయించింది.. అయితే రాష్ట్రంలో రైతులు సీజన్ మొదలయ్యే నాటికే ఎక్కువ మొత్తంలో యూరియా కొనుగోలు చేశారు. మొత్తంగా ఇప్పటివరకూ రాష్ట్రంలోని రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించారు. గత ఏడాది సెప్టెంబర్ 10 నాటికి రాష్ట్రంలో 5.06 లక్షల టన్నుల యూరియాను కొనుగోలు చేయగా ..ఈ ఏడాది ఇప్పటివరకు 6.11 లక్షలు టన్నుల యూరియా కొనుగోలు చేశారు. అంటే అద నంగా 1.04 లక్షల టన్నుల యూరియా ఎక్కువ రైతులు కొనుగో లు చేశారు.. ఒక్క యూరియానే కాదు, డీఏపీ వంటి ఇతర ఎరువులు కూడా గత ఏడాది కంటే 20 శాతం అధికంగా రైతులు కొనుగోలు చేసిన విషయం ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 80,503 మెట్రిక్ టన్నుల యూరి యా నిల్వలు ఉన్నాయి. మరో 10 రోజుల్లో మరో 30 వేల టన్ను ల



యూరియా రాష్ట్రానికి రాబోతుంది. ఇవేకాకుండా దేశీ యంగా ఉత్పత్తి అయ్యే యూరియాలో మరో 80 వేల టన్నుల మన రాష్ట్రా నికి కేటాయించడం జరిగింది.. అందులో ఇప్పటి వరకు 12 వేల టన్నులు మాత్రమే వచ్చింది... రాబోయే రోజుల్లో మిగిలిన మొత్తం కూడా రానుందని వివరించారు.

### ధర తక్కువ..యూరియా కొరతకు ఒక కారణం

కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబా బు మాట్లాడటం ద్వారా కాకినాడ పోర్టుకు వచ్చే ఎరువుల్లో ఏడు ర్యాక్‌లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించింది.. అలాగే వైజాగ్, న్యూ మంగులూరు, రాయఘడ్ పోర్టుల నుంచి కూడా మనకు యూరియా అదనంగా మనకు 50 వేల టన్నులు యూరియా అందుబాటులోకి వస్తుంది. వాస్తవంగా చూస్తే ధర తక్కువ కావడంతో రైతులు ఇతర ఎరువుల కంటే యూరియానే ఎక్కువ వాడుతారు. 45 కిలోల యూరియా బస్తాకు కేంద్రం రూ.1900 సబ్సిడీగా ఇవ్వడంతో రూ.250కి రైతులకు వస్తోంది.. ఇదే సమ యంలో డీఏపీ ధర రూ.1350 పెట్టి కొనుగోలు చేయాల్సి రావ డం, ఇతర కాంప్లెక్స్ ఎరువుల ధరలు యూరియాతో పోలిస్తే చాలా అధికంగా ఉండటం కూడా యూరియా డిమాండ్-కొరత కు మరో కారణంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం సమర్థవంతం గా సాగునీటి ప్రణాళికలతో ముందుకు సాగుతోంది.. అదే సమ యంలో వర్షాలతో ఖరీఫ్‌లో రాయలసీమలో మెజార్టీ ప్రాజెక్టులకు సాగునీటిని విజయవంతంగా అందించడం జరిగింది.. దీంతో కృష్ణా, గోదావరి డెల్టాలతో పాటు రాష్ట్రంలోని నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు తదితర ప్రాంతాల్లో 1.6 లక్షల ఎకరాల అదనంగా సాగైంది. నీటి నిర్వహణతో సాగు విస్తీర్ణం పెరిగి యూరియా వినియోగం గతంలో కంటే పెరిగిందని చెప్పారు. వైసీపీ వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టే విధంగా ఏదో ఒక రాజకీయ డ్రామాలు ఆడుతోంది. కర్నూలు జిల్లా కోడుమూ రులో ఉల్లిరైతుల ఆత్మహత్యాయత్నం అంటూ అభాసుపాలైన సంగ తి తెలిసిందే.. తమ కుట్ర రాజకీయాల్లో అన్నదాతలను పావులుగా ఉపయోగించుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం తలెత్తిన యూరియా కొరత అంశంను దృష్టిలో పెట్టుకుని రాబోయే రబీ సీజన్ ఎటువంటి సమస్యలకు ఆస్కారం లేకుండా ఇప్పటి నుంచే ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.. రబీ సీజన్ కోసం కూడా 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కూడా సిద్ధం చేసు కుంటున్నామని తెలిపారు.

### యువ తరానికి లోకేష్ చొరవ ఆదర్శప్రాయం..

నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని తీసు కొచ్చేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో కేంద్రంతో సమన్వయం చేసు కుంటూ వారిని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు యువనేత లోకేష్ చూపిన చొరవ ప్రతిఒక్కరికి ఆదర్శం. సంక్షోభాల్లో ఉన్నప్పుడే అసలు సిసలైన రాజకీయ నాయకుడు బయటకు వస్తారని లోకేష్ మరోసారి నిరూపించారని ప్రశంసించారు.

# డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం

- కారణాలపై అన్ని రకాలుగా దృష్టి పెట్టాం
- అధికారులు తక్షణమే స్పందించారు
- ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉంది
- నీటిలో ఏ లోపం లేదు..రెండోసారి పరీక్షలు
- ఆర్ఆర్‌పేటలో మినరల్ వాటర్ సరఫరాకు చర్యలు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



విజయవాడ(చైతన్యరథం): డయేరియా బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పురపాలక మంత్రి పొంగూ రు నారాయణ తెలిపారు. నగరంలో డయేరియా ప్రబలిన 57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేటలో ఎమ్మెల్యే బోండా ఉమామహే శ్వరరావు, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో కలిసి గురువారం పర్యటించారు. డయేరియా ప్రబలడానికి గల కారణాలను అధికారులతో చర్చించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో చికిత్స పొందుతున్న డయేరియా బాధితుల ను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆ తర్వాత అక్కడి నుంచి కొత్త ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించారు. డయేరియా సోకడానికి ముందు బాధితులు తీసుకున్న ఆహారం, ప్రతిరోజూ మంచినీరు ఎక్కడి నుంచి తీసుకుంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించిన తర్వాత న్యూ జీజీహెచ్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. విజయవాడలో డయేరియా ప్రబలడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తనతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల కు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. డయేరి యా కేసులు వచ్చిన వెంటనే మున్సిపల్, వైద్య ఆరోగ్య అధికారు లు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించారని వివరించారు. ప్రస్తుతం 46 మంది బాధితులు చికిత్స పొందుతున్నారు..వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. ఇప్పటికే కొంత మంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ తాగునీటి నమూనాలను పరీక్షించగా ఎలాంటి బ్యాక్టీరి యా లేదని ప్రాథమిక నివేదికలో వచ్చింది..అయితే ఎక్కడైనా డ్రెయిన్లలోని నీరు మంచినీటి పైపులలో కలుస్తుందా అనేది కూడా పరిశీలిస్తున్నాం. అయితే పూర్తిస్థాయి రిపోర్టులు వచ్చే వరకూ మంచినీటి సరఫరాను నిలిపివేసినట్లు తెలిపారు. న్యూ ఆర్ ఆర్ పేట వాసులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని.. ఇకపై మినరల్ వాటర్ బాటిళ్ల నీటిని సరఫరా చేయాలని నిర్ణయిం చినట్లు మంత్రి చెప్పారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందుతుందని..వీలైనంత త్వరగా పరిస్థితిని అదుపులోకి తీసుకొ స్తామని వివరించారు. బాధితుల పరామర్శ అనంతరం విజయవా డ కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ,మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, కార్పొరేషన్ ఇంజినీర్లతో తాజా పరిస్థితి, డయేరియాకు కారణాలపై సమీక్షించి సూచనలు చేశారు.

# 17 నుంచి మహిళలకు ప్రత్యేక వైద్యశిబిరాలు

- దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు
- ఇండోర్‌లో ప్రారంభించనున్న ప్రధాని
- విశాఖలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): మహిళల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశ వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక వైద్యశిబిరాలు, అవగా హన సదస్సులు జరగనున్నాయి. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షే మ శాఖ ఆదేశాల మేరకు "స్వస్త్ నారీ-స్వశక్త్ పరివార్ అభియాన్" నినాదంతో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు, ప్రాథమిక, పట్టణ, సామాజిక, ప్రాంతీయ, జిల్లా, బోధనాసుపత్రుల్లో ఈ వైద్యశిబిరాలు జరుగనున్నాయి. ఈ వైద్యశిబిరాల ద్వారా స్పెషలిస్టు వైద్యులు మహిళలకు చికిత్స అందించనున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ శిబిరాలను ప్రారం భించనున్నారు. ఇదే సమయానికి ఇతర రాష్ట్రాల్లో వైద్యశిబి రాలు ప్రారంభమవుతాయి. విశాఖలో జరిగే ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రం లోని 10,032 హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు, 1,144 పీహెచ్‌సీ లు, 560 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 175 సామాజిక ఆరోగ్య కేం ద్రాలు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వైద్యశిబిరాలు నిర్వహించే లా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**స్పెషలిస్టు వైద్యుల ద్వారా పరీక్షల నిర్వహణ**

ఈ వైద్యశిబిరాల్లో గైనిక్, చిన్నపిల్లల వైద్యులు, కంటి, ఈఎన్‌టీ, డెంటల్, సైకియాటిస్ట్, డెర్మటాలజీ వైద్యులు సేవలం దిస్తారు. ఈ శిబిరాల్లో ప్రత్యేకంగా హెల్త్ కియోస్క్‌లను ఏర్పాటు చేస్తారు. మహిళలకు హిమోగ్లోబిన్, బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్, గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తారు. చిన్నారులకు టీకాలు వేస్తారు. రక్తదాన శిబిరాలు కూడా నిర్వ హిస్తారు. పౌష్టికాహార ప్రాధాన్యం గురించి కూడా మహిళలకు వివరిస్తారు. గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేసి కార్డులు జారీ చేస్తారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు, 70 ఏళ్లు దాటిన వారికి వయో వందన కార్డుల జారీకి అవసరమైన రిజిస్ట్రేషన్లు ఈ వైద్య శిబి రాల్లో జరుగుతాయి.

**ఏర్పాట్లపై కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్**

మంగళగిరి ఏపీఐఐసీ టవర్స్‌లోని తన కార్యాలయం నుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వైద్య శిబిరాల నిర్వహ ణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. శిబిరాల ప్రారంభ కార్యక్రమం లో లోక్‌సభ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనేలా ఆహా న్వాలు పంపాలని, శిబిరాల ద్వారా చికిత్స పొందిన వారి వివరా లను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు, అసోసియేషన్ల వారిని కూడా వైద్యశిబిరాల నిర్వహణలో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.

# అబద్ధాల పుట్ట జగన్‌రెడ్డి

- ఫేక్ ప్రచారాలు ప్రజలు ఛీకొడుతున్నారు
- మెడికల్ కాలేజీలపై చెప్పేవన్నీ అసత్యాలే
- వారి పాలనలో మెడికల్ సీట్లు అమ్ముకున్నారు
- విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



మంగళగిరి (చైతన్యరథం): జగన్‌రెడ్డి మీడియా సమావేశంలో ప్రభుత్వంపై బురదజల్లుతూ అబద్ధాలు మాట్లాడటాన్ని విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఖండించారు. జగన్ అంటేనే 'అబద్ధాల పుట్ట', 'నేరాల దిట్ట', 'అవినీతికి పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ఓర్వలేక జగన్ ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తు న్నారని విమర్శించారు. మెడికల్ కాలేజీల విషయంలో జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి కట్టిన మెడిక ల్ కాలేజీలను చూస్తే 'ఆహా' అనడం కాదు.. ఏం 'ఖర్మ రా బాబు' అనిపిస్తుంది. ఆదోని, పాలకొల్లు, మదనపల్లి, పెనుకొండ ప్రాంతాల్లో కాలేజీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు 27 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశా రని, హైదరాబాద్‌లోని నిమ్స్, తిరుపతిలోని బర్డ్స్ వంటి సంస్థల ను నిర్మించి వైద్యసేవలు అందించారని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వైసీపీ నాయకులు, మంత్రులు వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లిన పరిస్థితిని ప్రస్తావిస్తూ వైద్యం గురించి మాట్లాడే అర్హత వారికి లేదన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు సీట్లను అమ్ముకుందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ 85 శాతం హామీలను విస్మరించారని ఆరోపించారు. చంద్రబా బు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తుంటే ప్రజలు హర్షిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో వారికి కొన్ని కోట్ల రూపాయలు ఆదా అయిందని, ఈ పథకం అద్భుతంగా సక్సెస్ అయిందని చెప్పారు. మెడికల్ కాలేజీలపై జగన్ చేస్తున్న ఫేక్ ప్రచారాలను ప్రజలు ఛీకొడుతు న్నారని పేర్కొన్నారు.

**శవ రాజకీయాలతో సైకోలా తయారయ్యారు**

జగన్‌రెడ్డికి కావాల్సింది శవ రాజకీయాలు. రాష్ట్రంలో ఎవరై నా పెట్టుబడులు పెడితే బెదిరింపులకు పాల్పడే వారు ఇప్పుడు అధికారంలోకి వస్తామని బెదిరిస్తున్నారని ధ్వజమె త్తా రు. జగన్ ప్రజలను మోసగించినందుకే.. అందుకే ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా చేశారని అన్నారు. చంద్రబాబు నాయక త్వంలో ఎన్డీఏ కూటమి మరో 25 ఏళ్లు అధికారంలో ఉంటుం దనే భయంతో జగన్ ఒక సైకోలాగా తయారయ్యారని విమర్శించారు. లోకేష్, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బీజేపీ నాయకత్వం ఎంత బాధ్యతతో పనిచేస్తున్నారో చూడాలని అన్నా రు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని లోకేష్ చొరవతో ప్రత్యే క విమానాల్లో తీసుచ్చారు.. అది బాధ్యత గల నాయకత్వమని తెలిపారు. జగన్‌రెడ్డికి ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదు. దోపిడీ చేశారు..అన్యాయం చేశారు.. చంద్రబాబు పాలనను ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, దేశంలోని ముఖ్యులు అంద రూ మెచ్చుకుంటున్నారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా అసెం బ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ ఆమోదించి జేజేలు కొట్టారు. నిన్నటి సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ దానికి నిదర్శనం. జగన్‌రెడ్డి తెలుగువారు నేపాల్‌లో ఇబ్బంది పడుతున్నా పట్టించు కోకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ప్రెస్ మీట్లు పెడుతున్నా రని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పు డు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని స్వయంగా వెళ్లి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నాయకత్వం అంటే అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పట్ల బాధ్యత ఉండాలని హితవుపలికారు.

**యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించారు**

యూరియా విషయంలో జగన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి ఎంత మేలు చేశారో ప్రజలకు తెలుసని, బ్లాక్ మార్కెట్ చేసి యూరియాను తరలించారని ఆరోపించారు. అన్ని రంగాల్లో నూ జగన్‌రెడ్డి విఫలమయ్యారని ఆయన పాలనలో పారిశ్రామిక వేత్తలు ఇబ్బంది పడ్డారని చెప్పారు. నిన్న అనంతపురంలో కియా మోటార్స్‌కి వెళితే అక్కడ పనిచేసేవారు చంద్రబాబుకు సెల్యూట్ చేశారు..గత ఐదేళ్లు వైసీపీ నాయకులు పరిశ్రమలను ఇబ్బంది పెట్టారని చెప్పారు. పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అద్భుతమైన మద్దతు తెలిపారు. 2029 ఎన్నిక ల్లో ఏమి జరుగుతుందో జగన్‌కు కూడా తెలుసు. ఒక్క ఛాన్స్ అడిగారు..అది ఇచ్చారు. ఆ ఛాన్స్ తర్వాత ఇంకా మీకు అవకా శం రాదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలం దరూ ఆనందంగా ఉన్నారు. ఆ ఆనందాన్ని చూసి తట్టుకోలేక జగన్‌రెడ్డి కోపం, ద్వేషంతో విషప్రచారాలు చేస్తున్నారు. అవి మానుకోకపోతే మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు.

## హోమీ బాబా క్యాన్సర్ సెంటర్‌లో

# 3 సూపర్ స్పెషాలిటీ కోర్సులు

- 10 సీట్లతో ప్రవేశాలకు అనుమతి
- సంస్థను అభినందించిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): దేశవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి ప్రబ లుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో 3క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ కోర్సులను ప్రారంభిం చటానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. విశాఖ లోని ప్రఖ్యాత హోమి బాబా క్యాన్సర్ ఆసుపత్రి, పరిశోధనా కేంద్రంలో మూడు ఎంసీహెచ్ కోర్సుల ను ప్రారం భించడానికి వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఎంసీహెచ్ సర్జికల్ ఆంకాలజీలో ప్రతి ఏడాది 2సీట్లకు, ఎంసీహెచ్ గైనకలాజికల్ ఆంకాల జీలో 4 సీట్లకు, డీఎం మెడికల్ ఆంకాలజీలో 4 సీట్లకు ప్రవేశాలు జరుగుతాయి. ఈ మూడు విభాగాల్లో రాష్ట్రంలో ప్రస్తుతం 13 ఎంసీహెచ్ సీట్లు మాత్రమే ఉన్నాయి. 120 పడకలతో కూడిన హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్, పరిశోధ నా కేంద్రం భారత ప్రభుత్వం వారి పూర్తి గ్రాంటుతో అణుశక్తి విభాగం పర్యవేక్షణలో నడుస్తున్న సంస్థ. మొత్తం 10 సీట్లతో 3 క్యాన్సర్ స్పెషాలిటీ కోర్సులను ప్రారంభించడానికి ముందుకు వచ్చిన ఈ సంస్థను మంత్రి అభినందించారు



చైతన్యరథం

# వాటర్ మేనేజ్‌మెంట్ విధానంతో సత్ఫలితాలు




- సీఎం చంద్రబాబు చర్యలతో రైతులకు మేలు
- వైసీపీ పాలనలో మూలనపడ్డ ఇరిగేషన్ ప్రాజెక్టులు
- వాటి మరమ్మతులకు సత్వరమే చర్యలు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్యరథం): దార్శనికుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వాటర్ సెక్యూరిటీ, మేనేజ్‌మెంట్ ఆలోచన విధానం మంచి సత్ఫలితాలను ఇచ్చిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టుకుని రాష్ట్రంలో కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారన్నారు. గురువారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జలవనరుల శాఖకు సంబంధించిన పలు ప్రాజెక్టుల ప్రగతిపై ముఖ్యమంత్రి సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. గతేడాది తో పోల్చితే రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్, మేజర్, మీడియం రిజర్వా యర్‌లలో నీటి నిల్వలు పెరిగాయన్నారు. గత ఏడాది వర్షపాతం తో పోల్చితే ఈ ఏడాది 9 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయినా కూడా భూగర్భజలాలు, మేజర్, మీడియం రిజర్వాయ ర్లలో నీటి నిల్వలు ఉన్నాయంటే వాటర్ సెక్యూరిటీ, మేనేజ్‌మెంట్ వల్లే సాధ్యం అయిందని తెలిపారు. మేజర్, మీడియం రిజర్వాయ ర్లలో 85.6 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని, భూగర్భ జల మట్టాలు కూడా 8.43 మీటర్లకు చేరుకున్నాయని తెలిపారు. తుంగభద్ర డ్యామ్ 33 గేట్లు మార్చడానికి రూ.52 కోట్ల నిధులను, ధవళేశ్వరం బ్యారేజ్‌కు కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.138 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారు..ఆయా పనులు వచ్చే ఏడాది వర్షా కాలం ప్రారంభంలోపు పూర్తి చేయాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రూ.209 కోట్లతో శ్రీశైలం ప్రాజెక్టులో గ్రౌటింగ్, స్పిల్ వే పనులు, అఫ్రాన్ వంటి పెండింగ్ పనులు చేయాలని సూచిం చారన్నారు. రాయలసీమలో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదభరితంగా ఉంటే గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, వచ్చే సీజన్ నాటికి గోరకల్లు రిజర్వాయర్‌కు మరమ్మతులు పూర్తి చేసేలా రూ.56 కోట్లు కేటాయించడం జరి గిందన్నారు. గత ఐదేళ్లలో చేయలేని పనిని ఒక్క ఏడాదిలోనే హం ద్రీ నీవా పనులు పూర్తిచేసి కుప్పంకు నీరందించామన్నారు. హం ద్రీ నీవా ద్వారా 497 చెరువులకు నీరు అందించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. 2026 జూన్‌కు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు 38,457 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొం దించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు వంశధార, తోటపల్లి, వంశధార –నాగావళి లింక్, జంఝావతి, హీర మండలం లిఫ్ట్, నాగావళి– చంపావతి, మహేంద్ర తనయ, తారకరామ వంటి కీలకమైన 9 ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయా లని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. మాచర్ల నియోజక వర్గంలోని వరికిపూడి శిల ప్రాజెక్ట్‌కు ఉన్న అడ్డంకులను అధిగమిం చేలా అనుమతులు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 1008 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉంటే, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వాటిలో దాదాపు 613 లిఫ్ట్‌లు పనిచేయడం లేదని, వీటి మరమ్మతులకు దాదాపు రూ.725 కోట్లు అవసరమని అంచనా వేయడం జరిగిందని, టెండర్ల ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వివరించారు. మంత్రి వెంట జలవనరుల శాఖ సలహాదారులు వేంకటేశ్వరరావు ఉన్నారు.

# మనుషులు మాట్లాడే భాషేనా..?

- జగన్‌రెడ్డి పొలిటికల్ లీడరా..స్ట్రీట్ ఫైటరా?
- దూకి చావమంటారా సంస్కారం ఉందా?
- తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి ఎదుటివారిని గౌరవిస్తారనుకుంటే కలే
- ఎన్ని శాపనార్థాలు పెట్టినా సీఎం కాలేరు
- ప్రజలు ఛీకొడుతున్నారు..తెలుసుకోండి
- హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనలో హామీల అమలు, కూటమి ప్రభుత్వం 15 నెలల పాలనలో హామీల అమ లుపై బహిరంగ చర్చకు మేం సిద్ధం..జగన్ సిద్ధమా? అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సవాల్ విసిరారు. సభ్యత, సంస్కారం లేని జగన్‌రెడ్డి మీడియా సమావేశంలో చంద్రబాబుకు శాపనార్థాలు పెట్టారు.. జుగుప్సాకరమైన భాష మాట్లాడుతున్నా రు.. ఆయన పొలిటికల్ లీడరా..స్ట్రీట్ ఫైటరా? అని ప్రశ్నించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో జగన్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ కౌంటర్ ఇచ్చారు. ఘోరంగా ఓడిపోయిన జగన్ నిరాశ, నిస్ప్రహలతో కొట్టుమిట్టాడు తున్నారు.

సంస్కారం లేకుండా జుగుప్సాకర భాష మాట్లాడుతు న్నారు. సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్, అచ్చెన్నాయుడులను బావిలో దూకి చావండని మాట్లాడటం జగన్ నిరాశ, నిస్ప్రహలకు పరాకాష్ట. తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి ఎదుటివారిని గౌరవిస్తా రని అనుకోవడం కలే అవుతుంది. కూటమి ప్రభుత్వంలో హామీల అమలు శరవేగంగా జరుగుతున్నాయి..జగన్ ఐదేళ్ల పాలనలో హామీల అమలు, కూటమి పాలనలో హామీల అమలుపై ఓపెన్ డిబేట్‌కు మేం సిద్ధం..జగన్ సిద్ధమా? అని సవాల్ విసిరారు. జగన్ రాష్ట్రానికి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా అభివృద్ధిలో ఇంకా వెనక్కి పోయింది. జగన్ అవివేకి. నేడు విపక్ష నేతగా ఉన్నా రాష్ట్రానికి ఉపయోగం లేదు. ఆయన భాష జుగుప్సాకరంగా ఉంటోంది.. సభ్యత లేదు..సంస్కార హీనుడు.. ఇలాంటి వ్యక్తి రాజకీయ నాయ కుడెలా అవుతాడు? అని ప్రశ్నించారు.

**ఎన్ని శాపనార్థాలు పెట్టినా సీఎం కాలేడు**

తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను గౌరవించడం తెలియదు. ప్రతిపక్ష నాయకులను గౌరవించడం తెలియదు. పెద్దవారిని ఆదరించడం తెలియదు. జగన్‌ను పెంచడంలో రాజశేఖర్‌రెడ్డి, విజయమ్మలు విఫలమయ్యారు. తండ్రితో సమాన వయసు ఉన్న చంద్రబాబును వెళ్లి బావిలో దూకమనడం బుద్ధి ఉన్న వాడెవరూ అలా మాట్లాడరు..ఇంగిత జ్ఞానం ఉన్న వాడెవరూ అలా అనరు. చంద్రబాబు, అచ్చెన్నాయుడు, పవన్‌కల్యాణ్‌లను వెళ్లి బావిలో దూకమంటాడా? శాపనార్థాలు పెడతారా? ఎన్ని శాపనార్థాలు పెట్టినా జగన్ మాత్రం సీఎం కాలేడు. ఇలాంటి మాటలు మాట్లా డితే ప్రజలు సహించరు..ఛీకొడతారు. సంస్కారం ఉంటేనే ప్రజలు ఓట్లేస్తారు. రాజకీయ నాయకులు ఒక చెంప మీద కొడితే ఇంకో చెంప చూపినట్లుండాలి. జగన్ తనది క్రైస్తవ మతమని, తాను బైబిల్ చదువుతానని చెప్పుకుంటుంటారు. క్రైస్తవత్వానికి వ్యతిరేకం గా జగన్ వ్యవహరిస్తున్నాడు. బైబిల్‌లో ఇలా బావిలో దూకమని చెప్పమని రాసి ఉంటుందా? అని ప్రశ్నించారు.

**జగన్ గత చరిత్ర జనం తెలుసుకోవాలి**

2017 ఆగస్టు 4న నంద్యాల ఉప ఎన్నిక జరుగుతుండగా చంద్రబాబును నడి రోడ్డుపై కాల్చిపడేయండని జగన్ అన్నారు. ఆయన పొలిటికల్ లీడరో, స్ట్రీట్ ఫైటరో అర్థం కావడంలేదు. స్ట్రీట్ ఫైటర్‌కే ఇలాంటి మాటలొస్తాయి. చెప్పుతో కొట్టాలని కూడా అన్నా రు. జగన్ తండ్రిని కూడా అలాగే అని ఉండవచ్చు. అందుకే వైఎస్ బతికున్నప్పుడు జగన్‌ను తాను ముఖ్యమంత్రి అయ్యే వరకు హైదరాబాద్ రావొద్దన్నారు. కావలసినంత డబ్బిస్తా.. నీ జల్సాలు బెంగళూరులో చేసుకోమని వైఎస్ అనడం వాస్తవం కాదా? జగన్ నేరప్రవత్తి తెలిసే హైదరాబాద్‌లో అడుగుపెట్టనివ్వలేదు. జగన్ గత చరిత్ర గురించి జనం తెలుసుకోవాలి. నడి రోడ్డుపై ఉరితీ యాలి అనడం తప్పు. పెద్దవారిని గౌరవించు, సభ్యత, సంస్కారా లతో మాట్లాడాలని జగన్ తల్లిదండ్రులు నేర్పలేదా? జగన్ తనకు ముఖ్యమంత్రి పీఠం ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తు న్నారు.

వైసీపీ ఒక అసాంఘిక శక్తుల పార్టీ. రాష్ట్ర ప్రజలు జగన్ సంగతి తెలిసి 11 సీట్లకు పరిమితం చేసినా జగన్‌లో మార్పు రాలే దు. జగన్ తనకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుతున్నాడు. అంబటి రాంబాబు, రోజా, జైల్లో ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, సజ్జల భార్గవ్‌రెడ్డి లాంటి వారు సీఎం పదవి ఇవ్వ రు. 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇవ్వాలి. జగన్‌ను మెచ్చి, నచ్చితే ఇస్తారు తప్ప బావిలో పడేస్తా, తుపాకితో కాల్చేస్తా, చీపుర్లతో కొడతా, బంగాళాఖాతంలో కలుపుతా, నడిరోడ్డు మీద ఉరి తీస్తా అంటే సీఎం పదవి ఇవ్వరు. కూటమి పార్టీలు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని నిరూపించగలరా? ఓపెన్ డిబేట్‌కు రాగలరా? జగన్ తనకు సభ్యత, సంస్కారాలు నేర్పండని ఏదైనా రిటైర్డ్ టీచర్‌ని పెట్టుకోవాలని సూచించారు. మరోసారి చంద్ర బాబును బావిలో దూకండని వంటి తప్పుడు మాటలు మాట్లాడొద్దని హెచ్చరించారు.

# జగన్ అవినీతికి అధికారుల బలి

***మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి - ఏఎంసీ చైర్మన్ల ప్రమాణానికి హాజరు***



రాయచోటి (చైతన్యరథం): రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మండలాల మార్కెట్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డ్‌లో జరిగింది. రాయచోటి ఏఎంసీ చైర్మన్‌గా బోడేపల్లి రామప్రసాద్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఏఎంసీ చైర్మన్‌గా ఎస్ఎండీ షఫీ నాయక్ ప్రమాణస్వీకారం చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సహచర మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్‌రెడ్డి పాలన లో చేసిన అక్రమాలపై మంత్రి మండిపల్లి ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి చేసిన అవినీతికి అధికారులు బలవుతున్నారని అన్నారు.. తెలుగు దేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు దక్కుతాయ ని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లాబాబు, జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కాకాణి.. శిక్ష నుంచి తప్పించుకోలేవు..

- గ్రావెల్, భూకబ్జాలు, మైనింగ్‌లతో దోచుకున్నారు
- నాసిరకం మద్యంతో వేలాది ప్రాణాలు తీశారు
- 204 పేరుతో మీకు డాక్టరేట్ ఇవ్వాల్సిందే
- సాగరమాల రోడ్లకు రూ.2.56 కోట్లు చెల్లించి
- ఏఎంఆర్, వీడీబీ కంపెనీలు గ్రావెల్ తోలుకుంటే
- మేం దోచుకున్నామంటారా?
- మేం తప్పుడు పనులు చేయం..చేయబోం
- సాగరమాల రోడ్డు పనులు వద్దని చెప్పగలరా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన ఆరోపణలపై ధ్వజమెత్తారు. నిత్యం తనను, టీడీపీని, నాయకులను తిట్టందే ఆయనకు తిన్నది అరగదు. ఫ్యాన్ వేస్తే నేను ఎగిరిపోతానం ట..నాకు ఆయన మాదిరిగా ఊళ్లోళ్లవి అడ్డంగా తినే అలవాటు లేవని ధ్వజమెత్తారు. మొన్నటిదాకా 2014లో గోవా నుంచి కల్తీ మద్యం తెప్పించిన కేసులో సహ నిందితుడు రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి కోసం చెలరేగిపోయాడు..కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చూసిచూసి చెక్కతో కొట్టి పంపించేశాడు..అక్కడి నుంచి తలదించు కుని వెనక్కివచ్చేలా తరిమేశాడు. చంద్రబాబు పేరెత్తే అర్హత కాకాణికి లేదు. మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి నాసికరమైన మందుతో వ్యాపారం చేసి 30 వేల మంది ఆడపడుచుల తాళిబొట్లు తెంచి చివరకు రూ.3500 కోట్లు అడ్డం గా దోచేశారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ సూపర్ సక్సెస్ కావడంతో ఓర్వలేక అక్కడ జగన్‌రెడ్డి...ఇక్కడ కాకాణి ఏడుస్తున్నారు. వెంకటాచలం మండలంలో మేం కోట్ల విలువైన గ్రావెల్ కొట్టేస్తున్నామని నోరు పారేసుకుంటున్నాడు.

**సాగరమాల రోడ్డు పనులు వద్దని చెప్పగలరా?**

ముత్తుకూరు తీరప్రాంతంలో సాగర మాల ప్రాజెక్టులో భాగం గా రహదారుల నిర్మాణం జరుగుతోంది, ఆ ప్రాజెక్టును ఏఎంఆర్, రిత్విక్స్ ప్రాజెక్ట్స్ కంపెనీలు చేస్తున్నాయి. ఆయా కంపెనీలు తాము చేస్తున్న పనులకు గ్రావెల్ తోలుకుని మైనింగ్ సీనరేజ్‌తో పాటు జీఎస్టీ చెల్లిస్తున్నాయి. ఏఎంఆర్, రిత్విక్ ప్రాజెక్ట్స్ కంపెనీలు 415319 క్యూబిక్ మీటర్లు, 146770 యూనిట్లు, 20967 ట్రిప్పుల మట్టిని తోలుకుని రూ.1.86 కోట్ల సీనరేజీ చెల్లించారు. మొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉదయగిరి నుంచి పోటీ చేసిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కుమారుడు అభిషేక్‌రెడ్డికి చెందిన కంపెనీ అయిన వీడీబీ పోర్టు రోడ్డు పనిచేస్తోంది. వీడీబీ కంపెనీ 1,53,695 క్యూబిక్ మీటర్లు, 54309 యూనిట్లు, 7758 ట్రిప్పుల గ్రావెల్ తోలుకుని రూ.63.45 లక్షల సీనరేజీ చెల్లించింది. రెండు కంపెనీలు కలిపి రూ.2.56 కోట్లు చెల్లించాయి. మేకపాటి అభిషేక్‌రెడ్డికి ఫోన్ చేసి జాతీయ రహదారి పనులు అవసరం లేదని, గ్రావెల్ తీసుకెళ్లొద్దని కాకాణి చెప్పగలడా అని ప్రశ్నించా రు. సాగరమాల రోడ్లు మాకు అవసరం లేదని అయినా కాకాణి చెప్పాలి..లేదంటే గ్రావెల్‌ను తోడేరు నుంచి తోలించాలని హితవుపలికారు.

**గ్రావెల్‌ను తవ్వేసి అమ్ముకుంది మీరేగా?**

నిద్రలే చినప్పటి నుంచి గ్రావెల్‌లో సోమిరెడ్డి దోచేశాడు ..సోమిరెడ్డి కొడుకు దోచేశాడు అని తప్ప రెండో మాట రాదా? వైసీపీ హయాంలో సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువులో గ్రావెల్ మొత్తం లేపేశాడు. రైతుల పేరు రూ.1 మాత్రమే సెస్ చెల్లించి మా అల్లీపు రం చుట్టుపక్కల వేసిన లేఅవుట్లన్నింటికి గ్రావెల్ తోలి కోట్ల రూపాయలు దోచుకున్నాడు. ఎస్ఈజెడ్ భూముల్లో సిలికా మైనింగ్ అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడాడు.. అధికారులను బొక్కలో వేయిస్తానంటూ బెదిరిస్తున్నాడు. ఆ ఎస్ఈజెడ్ సీవీ రావుది.. జగన్‌రెడ్డి 2019లో సీఎం కాగానే ఆ ఎస్ఈజెడ్‌ను రద్దు చేశారు. సీవీ రావు న్యాయపోరాటం చేసి మరో ఇండస్ట్రీ పేరుతో అనుమతులు తెచ్చుకున్నారు. కాకాణి చెబుతున్న సిలికా మైనింగ్‌కు 10-10-2023న 80 ఎకరాల్లో అనుమతి ఇచ్చారు. ఆ సమయంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమే...ఆ కంపెనీకి ఎందుకు మైనింగ్ లీజు మంజూరు చేశారో ఆయనే చెప్పాలి. ఇదే మైన్‌కు సంబంధించి 2018లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని రంకెలేస్తున్నాడు. .ఎవరిపై చర్యలు తీసుకుంటాడు.. వాళ్ల ప్రభుత్వంలో అనుమతు లిచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు.

**మీలా అక్రమాలను ప్రోత్సహించలేదు**

మరుపూరులోని ఒక భూమిలో టేకు చెట్లు నరికేశామని మాట్లాడారు..తమ భూమిలోని టేకు చెట్లు నరికేశారని రాజేశ్వర మ్మ ఫోన్ చేసి చెప్పారు..నెల్లూరుకు చెందిన నందా ఫ్యాన్సీ యజమానులు వచ్చి ఆ భూములు తమవని, తమ పొలంలో చెట్లు తాము కొట్టుకున్నామని చెప్పారు...అదే క్రమంలో గుంటూరుకు చెందిన మరొకరు వచ్చి ఆ భూములు తమవని చెప్పుకొచ్చారు ఇవన్నీ విన్నాక తహసీల్దారుకు ఫోన్ చేసి ముగ్గురిలో ఎవరది న్యాయమైతే..వారికి న్యాయం చేసి మిగిలిన వారిపై చర్యలు తీసు కోమని సూచించాం. నేను కాకాణి గోవర్ధన్ రెడ్డి మాదిరిగా మరుపూరులో 57 ఎకరాల ప్రభుత్వ భూములను ఇన్ కంట్యాక్స్ కట్టే వారి పేర్లపై రాయించలేదు..వీరవసంతరావు లాంటి తహశీ ల్దార్లు సస్పెండ్ అయ్యేలా అక్రమాలను ప్రోత్సహించలేదు. మా రాజకీయ జీవితంలో తప్పుడు పనులు చేయలేదు..చేయబోమని స్పష్టం చేశారు.

**కాకాణికి అప్పుడే శిక్ష పడి ఉంటే..**

ప్రజాప్రతినిధులపై నమోదైన కేసుల్లో ఏడాది లోపు విచారణ పూర్తి చేయాలని సుప్రీంకోర్టు చెబుతోంది. 11 ఏళ్లు గడుస్తున్నా కల్తీ మద్యం కేసు ఎందుకు హియరింగ్‌కు రావడం లేదో పీపీలు, కోర్టులు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి నేరస్తులకు మొదటి తప్పు చేసినప్పుడే శిక్ష పడి ఉంటే 2019-24 మధ్య వందలాది మంది ఆస్తులు అన్యాక్రాంతమయ్యేవి కావు.. అమాయకులు అక్రమ కేసులతో జైలుపాలయ్యే వారు కాదు,, వేల కోట్ల ప్రజాధనం దోపిడీకి గురై ఉండేది కాదన్నారు. 2016లో తమ కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులు న్నాయంటూ నకిలీ పత్రాలు సృష్టించి రెండు నెలలు కనిపించ కుండా పోయాడు. ఆయన నేరాలకు పాల్పడ్డాడని చెప్పేందుకు ప్రతి కేసులో పక్కా ఆధారాలున్నాయి..ఏ కేసులోనూ శిక్ష నుంచి తప్పించు కోలేడని స్పష్టం చేశారు.

**కాకాణికి మరో పీహెచ్‌డీ ఇవ్వాల్సిందే**

జగన్‌రెడ్డికి మేనత్త వరుసయ్యే ఆమె విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీగా మా కాకాణికి పీహెచ్‌డీ ఇచ్చారు. ప్రజల సొత్తు ఎలా దోపిడీ చేయాలో, గ్రావెల్‌ను ఎలా ఖాళీ చేయాలో, ఊళ్లోళ్ల ఆస్తులు ఎలా కొట్టేయాలో పరిశోధనలు చేసినందుకు ఆయనకు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్టున్నారు. ఇప్పుడు ఆయన కు మరో పీహెచ్డీ ప్రదానం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నకిలీ డాక్యుమెంట్ల కేసులో 60 రోజులు కనిపించకుండా పోయాడు. మొన్న రుస్తుం మైనింగ్ కేసులో మొదట చింతా మణిలో 57 రోజులు అరణ్యవాసం గడిపాడు. అరెస్ట్ అయ్యాక జైలులో 87 రోజులు అజ్ఞాత వాసం పూర్తిచేసుకున్నాడు. మొత్తంగా 117 రోజుల అరణ్యవాసం, 87 రోజుల అజ్ఞాత వాసంతో 204 రోజులు కనిపించకుండాపోయి రికార్డు సృష్టించాడు. ఇన్ని ఘనతలు సాధించినందుకు డాక్టర్ 204 పేరుతో కాకాణికి మరో పీహెచ్‌డీ ప్రదానం చేయాల్సిందే. మొన్నటిదాకా అధికార దర్పంతో అరాచకాలు చేయబెట్టే గత ఎన్నికల్లో ప్రజలు కాకాణిని తరిమి తరిమి కొట్టారనే విషయం గుర్తుంచుకోవాలని హితవుపలికారు.

# 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్‌కార్డులు

- తప్పులుంటే మార్పులు, చేర్పులకు అవకాశం
- మన మిత్ర యాప్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు
- కార్డులు రాని వారికి డిసెంబర్‌లో రిజిస్టర్ పోస్టు
- 96 శాతం కుటుంబాలకు ఈకేవైసీ పూర్తి
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా 29, 796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పార దర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగు తుందని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లయీస్ భవన్‌లో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్‌లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. నాలుగు దశల్లో 1.45 కోట్ల స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకేవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకేవైసీ చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. స్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకేవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచా రం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు. రేషన్‌కార్డులో మార్పులు చేయాల్సి వస్తే.. సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31 వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్‌లో కూడా కార్డులో మార్పు లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ను మీ ఫోన్‌లో స్కాన్ చేసి అక్కడ మీకు కలిగిన ఇబ్బందిని తెలియజేయవచ్చన్నారు. నవంబరు 1 నుంచి నామినల్ ఫీజు రూ.35 చెల్లిస్తే కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులు పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులో ఇంటికి పంపిస్తున్నామన్నారు. అక్టోబర్ 31 వర కు మాత్రం ఉచితంగా నిర్ధేశించిన ప్రాంతాల్లో ఈ స్మార్ట్ కార్డులు అందిస్తామన్నారు. మూడు నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే రేషన్‌కార్డు రద్దు అవుతుందని, కానీ ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే మళ్లీ యాక్టివేట్ అవుతుందన్నారు. 890 కార్డులు రద్దుకు సంబంధించి మాకు దరఖాస్తులు వచ్చాయ ని, స్థానిక తహశీల్దారు దీనిపై పరిశీలన చేసిన తర్వాత అర్హత ఉంటే మళ్లీ కార్డులు పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతినెలా రేషన్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ మూడో విడతలో ఉన్నామన్నారు. 97.59 లక్షల మందికి తొలి విడతలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. రేషన్‌కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి ఉచితంగా గ్యాస్ అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కిలోల సిలిండర్ నుంచి 14.5 కిలోల సిలిండర్లను అందిస్తున్నామ న్నారు. మొదటి, రెండో విడతకు మనకు కొత్తగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్‌లు పెరిగాయని వివరించారు.

# 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

- 15 నెలల్లోనే రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు
- వైసీపీతో పారిశ్రామికాభివృద్ధికి విఘాతం
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా ముందుకెళతాం
- గత ఒప్పందాల మేరకే భూ కేటాయింపు
- పరిశ్రమలు, వాణిజ్య మంత్రి టి.జి.భరత్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్‌రెడ్డి అండ్ కో ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధితో ముందుకుపోతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తిరోగ మనంలో ఉన్న పారిశ్రామిక రంగం చంద్రబాబు నేతృత్వంలో పురోగమనంలో ఉందన్నారు. ఆయనే మన రాష్ట్రానికి బ్రాండ్ అం బాసిడర్‌గా ఉన్నందున 15 నెలల కాలంలోనే దాదాపు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. అది ఓర్వ లేని జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు, నీలి మీడియా తప్పుడు కథనాలతో విషం చిమ్ముతున్నారన్నారు. ఏ పరిశ్రమకు అయినా భూమిని కేటా యించే విషయంలో ప్రభుత్వం ఎంతో వ్యూహాత్మకంగా వ్యవ హరిస్తూ ఎన్నో స్థాయిల్లో వెరిఫికేషన్లు అయిన తదుపరి మాత్రమే ఆ భూమికి సేల్ అగ్రిమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం నిర్దేశిం చిన నిబంధనలను నెరవేర్చిన తదుపరే సేల్ డీడ్ చేయడం జరుగుతుందన్నారు. అయితే ఈ ప్రక్రియపై ప్రధాన ప్రతిపక్షా నికి ఎటువంటి అవగాహన లేకుండా ఇప్కో, హెచ్‌ఎఫ్‌సీఎల్, ఎలీప్, వారాహి ఆక్వా ఫార్మ, జై కుమార్ సంస్థలకు అడ్డగోలుగా భూము లు ఇవ్వడం జరిగిందనే తప్పుడు కథనంతో విషం చిమ్మడం జరిగిందన్నారు. ఇప్కో, హెచ్‌ఎఫ్‌సీఎల్, ఎలీప్ సంస్థలకు గతంలోని ఒప్పందాల మేరకే భూములను కేటాయించడం జరిగిందని తెలిపారు. వారాహి ఆక్వా ఫార్మ, జై కుమార్ సంస్థలు వారి సొంత స్థలాల్లో ప్రైవేట్ పార్కుల అభివృద్ధికి అనుమతించడం జరిగిందన్నారు. ఈ భూములతో ఏపీఐఐసీకి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతి పక్షం అనేది నిర్మాణాత్మ కమైన పాత్రను పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలే కానీ, ఇటువంటి తప్పుడు కథనాలతో రాష్ట్ర పురోభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. వారు తీరు మార్చుకోకుండా ఇదే పందాలో ప్రవ ర్తిస్తే వచ్చే




ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని హితవుపలికారు.

## ఉపరితల ఆవర్తనంతో..

# రాష్ట్రంలో రెండు రోజులు వర్షాలు



అమరావతి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 4.5 కి.మీ ఎత్తువరకు ఉపరితల ఆవర్తనం విస్త రించి ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరె క్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే రెండురోజు ల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం..దానిని ఆనుకుని ఉన్న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంద న్నారు. వీటి వల్ల రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. తీరం వెంబ డి 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తం గా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### నేడు, రేపు వర్షాలు

రానున్న రెండురోజులు వాతావరణం కింది విధంగా ఉం టుందని ప్రఖర్‌జైన్ వివరించారు. శుక్రవారం పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపు రం, వైఎస్సార్ కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురి సే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, కృష్ణా, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే శనివారం ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, , ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గురువారం సాయంత్రం 5 గంటల నాటికి నంద్యాల జిల్లా కొత్తపల్లెలో 60.2 మిమీ, ఎనకండ్లలో 52.2 మిమీ, పాములపాడులో 38.7 మిమీ, కాకినాడ జిల్లా సామర్లకోటలో 35.2 మిమీ, అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 34.7 మిమీ, విజయనగరం జిల్లా గొల్లపాడులో 33.2 మిమీ చొప్పున వర్షపాతం నమోదైందని వెల్లడించారు.

## ఎరువులు, పురుగుమందుల వ్యాపారులు

# నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సుల రద్దు

- పాస్‌బుక్‌లు చూడాలి..బిల్లులు ఇవ్వాలి
- వ్యవసాయాధికారులతో సహకరించాలి
- దసరాకు ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు
- కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్




రామచంద్రపురం (చైతన్యరథం): ఎరువులు, పురుగుల మందు లు అమ్మే వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలని, వాటిని అతిక్ర మిస్తే షాపులు లైసెన్స్‌లు రద్దు చేస్తామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో గడ్డి మందు తీసుకుని చనిపోయే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం పురుగుల మందు, గడ్డి మందులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతుల పాసు పుస్తకాలు చూసి మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇప్పటికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా కలెక్టర్ లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గం, ఇతర ప్రాంతాల్లో నూ గడ్డి మందు సేవించి సుమారు 35 మంది మృత్యువాత పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు వ్యవసాయ శాఖ అధికా రులతో సహకరించాలని కోరారు. వైసీపీ చేస్తున్న ఎరువులు కొరత అంశంపై మంత్రి సుభాష్ స్పందిస్తూ వైసీపీ కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని తనంతో విష ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కంటే ఎక్కువగానే రైతుల కోసం 7లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సంపూర్ణంగా అమలు చేయడంతో భయం మొదలైం దన్నారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని ఆనందం వ్యక్తం చేశారు. సూపర్‌సిక్స్ సూపర్ హిట్ సభ సూపర్ సక్సెస్ అయిందని తెలిపారు. ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దసరా పండుగ నాడు రూ.15 వేలు చొప్పున ఇవ్వను న్నట్టు సీఎం ప్రకటించారన్నారు. సీఎం అంటే గొప్ప పదవి కాదని కామన్ మ్యాన్ (ఒక సాధారణ మనిషి)లా ఉండాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలతోనే.. ప్రజల మధ్యనే ఉండాలనే ఒక సాధారణ మనిషిలా ఆయన బాటలో మేమంతా నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు బొండా వెంకన్న, కొత్తపల్లి మురర్జీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు

హైదరాబాద్ (చైతన్యరథం): ఏపీ మద్యం కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో గురవారం విస్తృతంగా సోదాలు జరిపారు. హైదరాబాద్, విశాఖలోని 10 కంపెనీల్లో అధికారులు తనిఖీలు చేశారు. దాదాపు 9 గంటలపాటు సిట్ అధికారులు ఈ సోదాలను నిర్వహించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 3 స్నేహహౌస్‌లో, రోడ్ నంబర్ 2 సాగర్ సొసైటీలో, కాటేదాన్-రాజేంద్రనగర్, ఖైరతాబాద్-కమలాపురి కాలనీ ఫేజ్-1లోని కార్యాలయాల్లో, విశాఖలోని వాల్తేర్ రోడ్-వెస్ట్‌వింగ్‌లో ఉన్న కార్యాలయంలో అధికారులు సోదాలు చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సాగర్ సొసైటీ అడ్రస్‌తో ఏకంగా నాలుగు కంపెనీలు ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 2 స్నేహ బిల్డింగ్‌లోని మూడో ఫ్లోర్‌లో ఆర్ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ సంస్థ ఏర్పాటు చేసినట్లు డాక్యుమెంట్లు ఆధారంగా కనుగొన్నారు. అయితే సదరు కంపెనీ కాగితాల్లోనే కానీ.. నిజంగా లేదని అధికారులు నిర్ధారించారు. సాగర్ సొసైటీ రోడ్ నెంబర్ 2లోని గ్రీన్ టెల్ ఎంటర్‌ప్రైజస్‌లో రెండు బృందాలు సోదాలు నిర్వహించాయి. ఏపీ లిక్కర్ స్కామ్ నగదు మళ్లించడానికి పలు డొల్ల కంపెనీలను ఏర్పాటు చేసినట్లు ఈ దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు గుర్తించారు. అందుకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను వారు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లోని సాగర్ సొసైటీ గ్రీన్ ఎంటర్‌ప్రైజస్‌లో సోదాలు కొనసాగుతుండగా.. నర్రెడ్డి సునీల్ రెడ్డి తరఫు న్యాయవాదులు అక్కడికి చేరుకున్నారు. తమ సోదాలకు ఇబ్బంది కలిగించవద్దంటూ వారికి సిట్ అధికారులు సూచించారు. అన్ని అనుమతులతోనే తాము ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సునీల్ రెడ్డి తరఫు న్యాయవాదులకు స్పష్టం చేశారు. అనంతరం ఆ న్యాయవాదులను అక్కడి నుంచి బయటకు పంపేశారు. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లతోపాటు హార్డ్ డిస్క్‌లు సైతం సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# జగన్ దుకాణం మూసుకోవాల్సిందే

**- మంత్రి గొట్టిపాటి ఎద్దేవా**



అమరావతి (చైతన్యరథం): సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతపురం సభతో వైసీపీ దుకాణం మూతపడినట్లే అన్నారు. ఈ సభకు ప్రజల స్పందన చూసి జగన్‌లో అస హనం పెరిగిపోయిందని విమర్శించారు. గత ఎన్నికల్లో దారు ణంగా ఓడించి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ సైకోయిజం మారలేదని నిరూపించుకుంటున్నారు.ఆయన మళ్లీ అధికారం లోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైసీపీ హడావిడి చేసింది. ఐదేళ్ల పాలనలో ప్రజలకు మేలు జరిగే ఒక్క మంచి పనీ చేయని జగన్.. నేడు కూటమి ప్రభు త్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఓర్వ లేకపోతున్నారు.అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం.ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అం దించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసునని మంత్రి గొట్టిపాటి అన్నారు.

# నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు



కొవ్వూరు (చైతన్యరథం): తెలుగు వారికి ఆపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్ అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. నేపాల్‌లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా నారా లోకేష్ స్పందించారు. గత బుధవారం అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు. రియల్‌టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్‌ను కమాండ్ కంట్రోల్ రూమ్ మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లోకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు. కేంద్రం అండతో.. సమన్వయంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

**తెలుగువారికి అండగా...**

కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారు. నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే జగన్‌రెడ్డి నుంచి కనీస స్పందన లేదు. మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదు. ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడం జరిగింది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 48వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిమిత్తం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంఖుస్థాపన చేశారు. సదరు డివిజన్లోని సిటీఆర్ఐ ఆటో స్టాండ్ దగ్గర నుంచి 5వ నెంబర్ బస్టాండ్ వరకు రూ.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజి నిర్మాణం కోసం ఆయన స్థానిక నాయకులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలల్లో రాజమండ్రి నగరంలోని 42 డివిజన్లలో సుమారు రూ.130 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, ఇటీవల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి రూ.20 కోట్ల అంచనా వ్యయంతో పనులకు టెండర్లు పిలిచామన్నారు. ఆయా డివిజన్లలో ప్రజలు ఏ పని చేయాలని కోరితే ఆ పనులు చేపడుతున్నామని ఆయన చెప్పారు. అధికారం చేతిలో ఉందికదా అని తమ ఇష్టానుసారం పనులు చేపట్టి ప్రజాధనం దుర్వినియోగం చేయడంలేదని, ప్రజాప్రతినిధిగా తనకు తోచిన పనులు చేయడం కాకుండా స్థానిక ప్రజలు కోరినట్లుగా రోడ్లు, కాలువలు, పార్కులు తదితర అభివృద్ధి పనులు చస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఇంకా ఎక్కడ అభివృద్ధి పనులు కావాలో ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే ఆ పనులు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కల్చరల్ క్యాపిటల్‌గా ఉన్న రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి అనేది నగర ప్రజల 15 ఏళ్ల కల అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పురందేశ్వరితో కలిసి ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చుకుంటూ నేడు రూ.8కోట్ల రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేపాల్ నుండి స్వస్థలాలకు తెలుగు ప్రజలను సురక్షితంగా తీసుకువచ్చిన మంత్రి నారా లోకేష్‌కి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, బండిపాలెం పిఎసిఎస్ చైర్మన్ బొల్లినేడి అప్పారావు, పోలంపల్లి పిఏసిఎస్ చైర్మన్ మన్నె బాలకృష్ణ, నియోజకవర్గ బీసీ నాయకులు ఆవుల రామారావు మరియు నాయకులు పెనుమత్స వర్మ, గింజుపల్లి కృష్ణ, మన్నె భాస్కరరావు, కంభంపాటి పుల్లారావు, వంకాయలపాటి బ్రహ్మం, షేక్ ఉమ్మర్, పఠైబోయిన నాగరాజు, దారెల్లి చిరంజీవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్‌లో చిక్కుకున్న వారి పట్ల మంత్రి నారా లోకేష్ ఆపద్భాంధవుడు



చీపురుపల్లి (చైతన్యరథం): నేపాల్ అల్లర్లలో చిక్కుకుని ప్రాణాలు కాపాడమని ఆర్తనాదాలు చేస్తున్న తెలుగు బాధితులకు నేనున్నానని ధైర్యం చెప్పిన ఏపీ సీఎం చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేశ్ ఆపద్భాంధవుడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు కితాబిచ్చారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ నేపాల్లో తెలుగు వారిని రక్షించేందుకు అనంతపురంలో జరిగిన 'సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభకు హాజరు కాకుండా సచివాలయంకు వెళ్లి అధికారులను పిలిపించుకొని బాధితులను రక్షించే కార్యక్రమం చేపట్టడం మానవత్వానికి నిలువుటద్దమని అన్నారు. తమ రాష్ట్రానికి చెందిన వివిధ ప్రాంతాల వారు వినోదం కోసం వెళ్లారని, ప్రతికూల పరిస్థితులు ఎదురవ్వడంతో భయాందోళన చెందారన్నారు. వారి ఆర్తనాదాలు విన్న లోకేశ్ స్పందించి ప్రాణాప్రాయం నుంచి తప్పించి వారిని క్షేమంగా వారి కుటుంబాలకు అప్పగించే చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు.

# టెక్కలి జిల్లా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ



పాలకొండ (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్టం మండలం సీఎస్పీ రహదారి కూడలి నుంచి ఎమ్.రాజపురం వరకు మొక్కలు నాటే కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ప్రతి పౌరుడు వృక్షాలను సంరక్షించాలన్నారు. పచ్చనిచెట్లు తగ్గుముఖం పడుతున్నాయని తెలిపారు. ఈ కారణంగా కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థుల పుట్టినరోజు సందర్భంలో మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను వారికి అప్పజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారిణి ప్రసూన, ఉపాధి హామీ ఏపీడీ శ్రీహరిరావు, ఏపీవో సత్యం నాయుడు, డీఆర్వో రమణమూర్తి, పాల్గొన్నారు.

# టెక్కలి జిల్లా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ



టెక్కలి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో టెక్కలి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకలు ఆసుపత్రిని మంజూరు చేసినందుకు గాను గురువారం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం మరియు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్‌నాయుడు చిత్రపటాలకు టెక్కలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... టెక్కలి నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి చెయ్యాలన్న తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, మామిడి రాము,కోళ్ల లవకుమార్,పోలాకి షణ్ముఖ్ రావు, మెండ దమయంతి, బెహర కాళీ అండ్ కృష్ణవేణి, బసవల అప్పలస్వామి, దల్లి ప్రసాద్ రెడ్డి,రెయ్యి ప్రీతీష్ చంద్ర,పరపటి చిన్నయ్య రెడ్డి, గండి సూర్యనారాయణ, పేర మురళి, కెల్లి శ్రీరాములు, అల్లు తులసి, ప్రుల్ల పరిద, బగాది హరి, గున్న రమణ, గండి చంద్ర రావు, పంగ మన్మధరావు, మంచాల సింహాచలం, దారపు రాము, గండేటి భీమారావు, చల్ల అప్పన్న, బొడ్డేపల్లి లచ్చు, సలాన వినోద్ కుమార్, పినిమింటి ఎర్రయ్య, యాళ్ల మల్లేష్, మామిడి నారాయణ, పెడాడ బలరాం, పొట్నూరు చిరంజీవి, పువ్వల ఢిల్లీ, పినకాన దేవానంద్, సతీవాడ లచుమయ్య, గేదెల రమణయ్య,కొనారి శంకర్, సీపాన సంజీవ్, బగాది సునీల్,కొరారి పండా, మక్కా శంకర్ రెడ్డి, గుంట్రోత్తు గణేష్, శ్రీను, బొడ్డేపల్లి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌లో ప్రతి విభాగం బలోపేతం : ఎమ్మెల్యే నసీర్

- **పేదలకు అత్యాధునిక వైద్య సేవలు**
- **రాష్ట్రంలో వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యం**
- **సీఎంఆర్ఎఫ్‌తో ఆరోగ్యానికి భరోసా**
- **జీజీహెచ్‌లో డిజిటల్ రేడియోగ్రఫీ మెషీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): ప్రభుత్వాస్పత్రిలో ప్రతి విభాగానికి అవసరమైన పరికరాలు, అధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ రేడియోగ్రఫీ మెషీన్‌ను గురువారం సూపరింటెండెంట్ యశస్వీ రమణతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ నిధులతో డిజిటల్ రేడియోగ్రఫీ మెషీన్‌ను సమకూర్చామని, రోజుకు సుమారు 400 వరకు ఎక్స్ రేలు తీసే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వాస్పత్రిలో ఆరు ఎక్స్‌రే మిషన్లు ఉన్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3500 వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారని చెప్పారు. సీఎం సహాయనిధి ద్వారా నిరుపేదలకు అత్యవసర సమయంలో ప్రైవేటు వైద్యం చేయించుకునే అవకాశం కల్పించారని తెలిపారు.

**నేపాల్ బాధితులకు గుండె ధైర్యమిచ్చాం**

నేపాల్ అల్లర్లలో చిక్కుకుని బిక్కుబిక్కుమంటున్న ఆంధ్రప్రదేశ్ వాసులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ గుండె ధైర్యంగా నిలిచారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నేపాల్ అల్లర్ల నేపథ్యంలో అక్కడ తెలుగు వారి పరిస్థితి తెలుసుకున్న వెంటనే మంత్రి లోకేశ్ అనంతపురం పర్యటన సైతం రద్దు చేసుకుని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షించారన్నారు. బాధితులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి ధైర్యం కల్పించారని, ఇది ప్రజలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు. మంత్రులు నారా లోకేశ్, హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, ఏపీ టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్‌కు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేపాల్ బాధితుల గురించి మానవతా దృక్పథంతో కూడా జగన్ స్పందించలేదని, ఇదేనా ప్రజల పట్ల వైసీపీకి ఉన్న చిత్తశుద్ధి అని విమర్శించారు.

# మానవీయ విలువల ప్రతిబింబం... కూటమి ప్రభుత్వం

●నేపాల్ బాధితుల్ని కాపాడడంలో మంత్రి లోకేష్ చొరవ అభినందనీయం

●ప్రజల పట్ల బాధ్యత, సంక్షేమ దృక్పథానికి ఇదే నిదర్శనం: జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): నేపాల్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో అక్కడ చిక్కుకు పోయిన తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో చొరవ కూటమి ప్రభుత్వం మానవీయ విలువలకు ప్రతిబింబంగా పేర్కొన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి నేపాల్‌లోని తెలుగు వారిని రక్షించి, స్వదేశానికి తిరిగి తీసుకువచ్చే చర్యలు వేగంగా, సమర్థంగా జరుగుతున్నాయని తెలిపారు. గురువారం ఈ మేరకు ఒక పత్రికాప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం నేపాల్‌లో చిక్కుకున్న వారిని తీసుకురావటానికి ఇలాంటి ప్రయత్నం చెయ్యలేదని, ఏపీ నుంచి కూటమిప్రభుత్వమే ఈ విధంగా ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రజల పట్ల బాధ్యత, సంక్షేమ దృక్పథానికి ఇది నిదర్శనంగా పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి లోకేష్ అనంతపురం పర్యటన రద్దు చేసుకుని మరీ అమరావతిలోని ఆర్టీజీఎస్ ఆఫీస్‌కు చేరుకుని ఎప్పటికప్పుడు సమీక్షించడం, ప్రభుత్వం ఢిల్లీలో ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడం ద్వారానే తక్షణ ఉపశమనం అందించగలిగామన్నారు. ఆయన స్వయంగా బాధితులతో ఫోన్‌లో మాట్లాడి, వివరాలు తీసుకుని అధికారులతో సమన్వయం చేయడం, ఢిల్లీలోని ఏపీభవన్‌లో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు, నీరు, ఆహారం, వసతి వంటి విషయాల్లో శ్రద్ధపెట్టడం పట్ల బాధిత కుటుంబాలు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాయని అన్నారు. ఈ ఏర్పాట్లతో ఇప్పటికే 22మంది ఏపీవాసులు భారత్‌కు చేరుకున్నారని, మరో 133మందిని ఇళ్లకు తీసుకొచ్చే చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మొత్తం 215మంది తెలుగువారిని క్షేమంగా తరలించేందు ప్రభుత్వం అన్నివిధాలుగా పని చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలు ఎక్కడున్నా, వారి రక్షణ, సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఉపాధి కోసం గల్ఫ్‌దేశాలకు వెళ్లి చిక్కుకుని పోయిన వారి, కంబోడియాలో ముఠాల బారిన పడిన వారిని ఇలానే వాట్సాప్ కాల్‌తో మంత్రి లోకేష్ కాపాడి స్వస్థలాలకు చేర్చారని తెలిపారు. గతంలోనూ తెలుగువారు ఉత్తరాదిన వరదలు, విపత్తుల్లో చిక్కుకున్నప్పుడు కూడా టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు వారి కోసం ప్రత్యేక విమానాలు పెట్టి మరీ వాళ్ళ ఇండ్లకు చేర్చిందని గుర్తు చేశారు.

# తెలుగు ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం : యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం) : ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. తెలుగు ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రతిసారి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి వారికి తగు సాయం చేశారని గుర్తుచేశారు. తండ్రి బాటలోనే తనయుడు లోకేష్ పయనిస్తూ నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా మన రాష్ట్రానికి రప్పించడంలో లోకేష్ చేసిన కృషి మరువలేనిదన్నారు. నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చేందుకు గత రెండు రోజులుగా లోకేష్ పడుతున్న తపన అభినందనీయమన్నారు. నేపాల్‌లో తెలుగువారు చిక్కుకుపోయారన్న సమాచారం అందుకున్న వెంటనే అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకొన్న లోకేష్ బుధవారం ఉదయాన్నే సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ను కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చి సహాయ చర్యలను వేగవంతం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నేపాల్‌లో చిక్కుకున్న 215 మంది తెలుగు వారికి తాగునీరు, ఆహారం అందించేలా కృషి చేశారని చెప్పారు. మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో కాంబోడియాలో చిక్కుకున్న మీసాల ఆదిబాబును రక్షించి మన రాష్ట్రానికి రప్పించడంలోనూ లోకేష్ కృషి అభినందనీయమని యార్లగడ్డ ప్రశంసించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలోనూ, గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించడంలోనూ చంద్రబాబునాయుడు కీలకపాత్ర పోషించారని అదే రీతిగా లోకేష్ తెలుగు ప్రజల పాలిట ఆపద్బాంధవుడుగా నిలిచారని యార్లగడ్డ ప్రశంసల వర్షం కురిపించారు. 215 మంది నేపాల్‌లో చిక్కుకుపోతే ప్రతిపక్ష పార్టీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి కనీసం స్పందించకపోవడం శోచనీయమన్నారు.

# ఆర్‌ఆర్‌పేటలో తాగునీటి పరీక్షలు చేశాం... ఏలోపం కనిపించలేదు



విజయవాడ (చైతన్యరథం): నగరంలోని ఆర్‌ఆర్‌పేటలో డయేరియా బాధితులు 46 మంది చికిత్స పొందుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు. చికిత్స పొందుతున్న వారంతా ప్రస్తుతం కోలుకుంటున్నారని చెప్పారు. విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో ఆయన పర్యటించారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే బొండా ఉమా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఉన్నారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో పరిస్థితిని మంత్రి పరిశీలించారు. స్థానిక మెడికల్ క్యాంపులో బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. డీఎంహెచ్వో సుహాసిని, మున్సిపల్ అధికారులతో చర్చించారు. కొత్త ప్రభుత్వాసుపత్రిలో రోగులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్‌ఆర్‌పేటలో నీరు కలుషితమైందా లేదా అనేది పరిశీలిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి పరీక్షలో ఏ లోపం కనిపించలేదని.. రెండోసారి పరీక్షిస్తున్నట్లు వివరించారు.

# ఇళ్లు పొంది నివాసం లేనివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

●టీడీపీ ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించి, రోడ్లువేసి, మౌలిక వసతులు కల్పించినా నేటికీ వాటిలో ఉండకపోతే ఎలా?

●టిడ్కో గృహ సముదాయంలో నిర్మిస్తున్న దుకాణాలు, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సచివాలయం నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయండి



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన గృహ నిర్మాణ పథకాన్ని ఇళ్లు లేని పేదలు సద్వినియోగం చేసుకోవాలని, టిడ్కో ఇళ్లు పొందిన వారు వాటిని వినియోగించుకోకుండా నిరుపయోగంగా ఉంచడాన్ని ప్రభుత్వం ఉపేక్షించదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. లబ్ధిదారులు టిడ్కోగృహాల్లో నివాసం ఉండనిపక్షంలో, వారి అర్హతను రద్దుచేసి, కొత్తవారికి కేటాయిస్తుందని త్వరలోనే ఈ దిశగా నిర్ణయం వెలువడుతుందని ఆయన స్పష్టంచేశారు. గురువారం ఆయన టిడ్కోగృహ నిర్మాణం, నివాసయోగ్యత, అర్హుల ఎంపికపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మౌలిక వసతులు కల్పించినా, రవాణా సౌకర్యం ఏర్పాటుచేసినా టిడ్కోఇళ్లుపొందిన లబ్ధిదారులు గృహాల్లో నివాసం లేకపోవడంపై ప్రత్తిపాటి అధికారుల్ని ఆరాతీశారు. 4512 ఇళ్లకు 1529లోనే నివాసముంటే ఎలా? నివాసానికి ఆసక్తి చూపని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయండి గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే పట్టణంలో ఫేజ్-1లో భాగంగా 4,512 టిడ్కో ఇళ్లు నిర్మించడం జరిగిందని, వాటిలో కేవలం 1529 ఇళ్లలో మాత్రమే పేదలు నివాసముంటున్నారని, 2504 మంది లబ్ధిదారులు తాళాలు తీసుకొని కూడా ఇళ్లను నిరుపయోగంగా ఉంచారని అధికారులు ఎమ్మెల్యేకు తెలియచేశారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ వాటాతో పాటు, లబ్ధిదారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం సకాలంలో చెల్లించకపోవడంపైనా ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించారు. ఇళ్లు పొందినవారు ఈఎంఐలు కట్టడం లేదని, దానివల్ల కొత్తవారికి బ్యాంకులు రుణాలునిరాకరిస్తున్నాయని అధికారులు చెప్పారు. తొలిదశలో ఇళ్లు పొందినవారిలో 570 మందికి బ్యాంకులు నేటికీ రుణాలు ఇవ్వలేదని తెలిపారు. తక్షణమే మెప్మా సిబ్బంది ద్వారా ఇళ్లలబ్ధిదారులు తమవాటా సొమ్ము చెల్లించేలా చూడాలని, రుణాలు పొందాల్సిన వారికి మేలుజరిగేలా త్వరలోనే బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. లబ్ధిదారులతో నేరుగా బ్యాంకులు మాట్లాడితే, వారి సందేహాలు తొలగిపోయి రుణమంజూరుకు మార్గం సుగమం అవుతుందన్నారు. బ్యాంకు అధికారులతో నెలనెలా బ్యాంక్ రుణాలు చెల్లించకపోయినా, ఇళ్లలో నివాసం ఉండకపోయినా, విద్యుత్ బిల్లులు చెల్లించకపోయినా ఇళ్లు పొందినవారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, అర్హులైన కొత్తవారికి కేటాయిస్తామనే సమాచారాన్ని టిడ్కో లబ్ధిదారులకు తెలియచేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అప్పటికీ వారు నివాసానికి ఆసక్తి చూపకుంటే వారి గృహ రిజిస్ట్రేషన్లు రద్దుచేయాలన్నారు. టిడ్కో గృహ సముదాయంలో నివాసముండే ప్రజలకోసం నిర్మిస్తున్న దుకాణ సముదాయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాల, సచివాలయం, రేషన్ దుకాణం నిర్మాణ పనుల్ని కూడా త్వరగా పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. టిడ్కో నివాస సముదాయ సమీపంలోనే శ్మశానవాటిక ఉండేలా చూడాలన్న అధికారుల విజ్ఞప్తిపై మాజీమంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యపై మంత్రి నారాయణతో మాట్లాడతానని, ఈ లోపు శ్మశానవాటికకు అనువైన స్థలాన్ని అధికారులు ఎంపిక చేయాలని ప్రత్తిపాటి సూచించారు.

**1008 ఇళ్లనిర్మాణం నవంబర్‌కి పూర్తై సంక్రాంతికి గృహప్రవేశాలు జరిగేలా చూడండి**

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రారంభించిన రెండోదశ ఇళ్లనిర్మాణం ఎంతవరకు వచ్చిందని, ఈ దశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లు ఎప్పటిలోగా పూర్తవుతాయని ప్రత్తిపాటి ప్రశ్నించగా, డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, రోజుకు 200 మందికి పైగా పనివాళ్లు నిర్మాణపనులు చేస్తున్నారని అధికారులు తెలిపారు. నవంబర్ నాటికే నిర్మాణాలు పూర్తిచేసి, సకల హంగులతో 2026 సంక్రాంతికి పేదలు గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, బేరింగ్ మౌలాలి, టిడ్కో అధికారులు, మెప్మా అధికారులు అరిఫా సుల్తానా తదితరులున్నారు.

# శాసనసభ నుంచి పారిపోతున్న జగన్... దమ్ముంటే సభకు రా!

విజయవాడ (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో జరిగిన దుర్మార్గాలు బయట పడతాయనే భయమే అసెంబ్లీ రాకుండా పోవడానికి కారణమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. విజయవాడ రూరల్ గొల్లపూడి టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "జగన్ రెడ్డి చేసిన అవినీతిని, వైద్య రంగంలో జరిగిన అవకతవకలను ప్రభుత్వం సభలో ప్రజల ముందు ఉంచబోతోంది. దమ్ము ధైర్యం ఉంటే జగన్‌రెడ్డి సభకు రావాలి. ప్రెస్ క్లబ్‌కు వచ్చి మీడియా ఎదుట మాట్లాడాలి," అని ఉమా సవాల్ విసిరారు. అయితే, గతంలో 1994లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకపోయినప్పటికీ సభకు హాజరయ్యామని గుర్తు చేశారు. ఇప్పుడు జగన్ మాత్రం ప్రతిపక్ష హోదా లేదని నెపం చెప్పుకుంటూ పారిపోతున్నాడన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో మెడికల్ కాలేజీల పేరిట వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు చెబుతూనే, కేంద్రం ఇచ్చిన నిధుల్లో కేవలం 470 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన దాఖలాలు ఉన్నాయని ఉమా పేర్కొన్నారు. కేంద్రం 975 కోట్లు విడుదల చేయగా, మిగతా నిధుల బొమ్మ ఏంటో జగన్ సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు తీసుకువచ్చిన ప్రాజెక్ట్ "ఎయిమ్స్‌కు కూడా నిర్వహించలేకపోయారు. రోజుకు నాలుగు నుంచి ఐదు వేల మంది ఓపి రోగులు వస్తుంటే, తాగునీళ్లు ఇవ్వడానికే జగన్‌రెడ్డికి వీలుకాలేదని అని ధ్వజమెత్తారు. కన్వీనర్ కోటాలో 85 శాతం స్థానాలను 50 శాతానికి తగ్గించి, ఎన్నారై కోటాను 15 శాతం నుంచి 35 శాతానికి పెంచడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం చేశారని విమర్శించారు. ఇది వైద్య విద్యలో సమాన అవకాశాలకు తీవ్ర ఆటంకంగా మారిందని తెలిపారు.



# అట్టహాసంగా పోలేరమ్మ జాతర ప్రారంభం

### ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

### పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



వెంకటగిరి, (చైతన్యరథం): శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. గురువారం ఉదయం స్థానిక వెంకటగిరిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ, కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్, కమిటీ చైర్మన్ గొల్లకుంట మురళి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ పోలేరమ్మ జాతర ప్రభుత్వ లాంఛనాలతో రాష్ట్ర పండుగగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత రెండవ సారి ఇక్కడ భక్తులు అమ్మవారి జాతర జరుపుకుంటున్నామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన మేరకు ఈ జాతరను రాష్ట్ర పండుగగా గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం, దాతలు, జిల్లా అధికారులు, శాసనసభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమానికి మద్దతునిస్తున్నారన్నారు. గతంలో 5 ఆలయాల్లో మాత్రమే రాష్ట్ర పండుగ వాతావరణం ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 11 ఆలయాలకు పెంచి, ప్రతి ఆలయానికి 50 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం అమ్మవారి జాతరకు 40 లక్షల రూపాయలు దేవాదాయ శాఖ నుండి విడుదల చేసిందని, ప్రభుత్వం డబ్బు ఎంత ఖర్చు పెట్టినా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం ముఖ్యమని భావిస్తోందన్నారు. కరోనా సమయంలో శీతలయాగం చేయడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. అమ్మవారికి బంగారు ఆభరణాలు, కిరీటం, స్వర్ణ హస్తాలు, స్వర్ణ పాదాలు చేయించాలని సంకల్పించి, కోటి 70 లక్షల రూపాయల విలువైన ఆభరణాలు తయారు చేశారన్నారు. శాశ్వత రాబడి కోసం 72 అంకణాల స్థలాన్ని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరుతో మార్పు చేసి, కోటి 65 లక్షల రూపాయలతో భవన సముదాయం, ధ్యాన మందిరం నిర్మించడానికి శంకుస్థాపన చేశామన్నారు. అమ్మవారికి నైవేద్యం పెట్టే స్థలం కోసం త్వరలో నిర్ణయం తీసుకుంటామని, ఇది అమ్మవారి సంకల్పం అని, దానిని నెరవేర్చడమే లక్ష్యమని తెలిపారు. మీడియా సహకారం కోరుతూ, ఇలాంటి కార్యక్రమాలను భక్తులకు తెలిసే విధంగా ప్రసారమాధ్యమాలు చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ: కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలతో అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించామని, ఈ సంవత్సరం ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు కేటాయించిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమ్మవారి పండుగని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. సుమారుగా వెయ్యి మంది పోలీస్ సిబ్బందిని నియమించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఒక మంచి దర్శన భాగ్యం కలిగించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా యంత్రాంగం అందరూ దగ్గరుండి ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ హర్షవర్ధన్ రాజు దగ్గరుండి నిత్యం పర్యవేక్షిస్తూ ఎలాంటి ప్రతికూల వాతావరణం కలగకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆహ్లాదకర వాతావరణం ఈ అమ్మవారి జాతర జరిగే విధంగా కృషిచేసారన్నారు. అనంతరం వెంకటగిరి పట్టణంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా శాశ్వత రాబడి కోసం 72 అంకణాల స్థలాన్ని అమ్మవారి ఆలయ ట్రస్ట్ పేరుతో మార్పు చేసి, కోటి 65 లక్షల రూపాయలతో భవన సముదాయం, ధ్యాన మందిరం నిర్మించడానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్

### ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రీకారం చుట్టారు. దీనికి సంబంధించి గురువారం భూమి పూజలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో రెండు నూతన అంబులెన్స్ వాహనాలను మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ హాస్పిటల్‌ను మంత్రులు సందర్శించి రోగులకు అవసరమైన మందులను అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ జనసేన నాయకులు, కార్యకర్తలు అధికారులు భారీగా పాల్గొన్నారు.

## సాలగ్రామ స్వామి సన్నిధిలో టీడీపీ ప్రముఖులు

తిరుచానూరు, (చైతన్యరథం): యోగిమల్లవరంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డితో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మూలవర్లుగా శివుడు, విష్ణువు, అమ్మవారు కలిసిన రూపం ఉండటం వెనుక ఆంతర్యాన్ని ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో పితృపక్షాల సందర్భంగా జరుగుతున్న అన్నదానం నైవేద్యాన్ని మూలవర్లకు, మూలవర్ల నీడగా కనిపిస్తున్న ధ్వజస్తంభానికి స్వయంగా టీటీడీ ఛైర్మన్ నాయుడు టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడులు సమర్పించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు విరివిగా వచ్చి స్వామి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవీ ప్రకాశ్, సాయి, ఆలయ ధర్మకర్త దినేష్ కుమార్, దీప, విష్ణు, సుశీలమ్మ, మోహన్ రాజ, జ్యోతీష్, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగువారికి ఆపదంటే మంత్రి లోకేష్ ముందుంటారు

### కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కితాబు



కోవూరు, (చైతన్యరథం): తెలుగు ప్రజలు ఎక్కడ ఆపదలో చిక్కుకున్నా రక్షించేందుకు మంత్రి నారా లోకేష్ ముందుంటారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నేపాల్‌లో చోటు చేసుకున్న విపత్కర పరిస్థితుల నుంచి తెలుగు ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ఆమె గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నేపాల్‌లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు చిక్కుకున్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారన్నారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటీన సచివాలయానికి చేరుకుని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం మొదలు.. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారని చెప్పారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని వివరించారు. సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జూన్ 2025లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారని, గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యతలను తెలియజేశారని కొనియాడారు.

## వీధి రౌడీలా మాట్లాడుతున్న మాజీ సీఎం జగన్‌రెడ్డి

### నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్



నెల్లూరు, (చైతన్యరథం): మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ పద్ధతులు మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇస్తే తప్పేంటి అని ఆయన ప్రశ్నించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను అధికారంలోకొస్తే మెడికల్ కాలేజీల అనుమతులు రద్దు చేస్తానని జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. తాను సీఎం అవుతానని జగన్ పదేపదే చెబుతూ పగటి కలలు కంటున్నాడని విమర్శించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ను బావిలో దూకాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన పాపాలకు వందల బావుల్లో దూకాలని కోటంరెడ్డి కౌంటర్ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి మనసు మార్చుకుని చంద్రబాబు కాళ్లు పట్టుకోవాలని.. లేదంటే చరిత్రహీనుడిగా మారిపోతాడని విమర్శించారు. కడప జిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడిగా గతంలో జగన్ పనిచేశారని.. వైసీపీని మూసేసుకొని.. జగన్ టీడీపీలో చేరాలన్నారు. వైసిపి నేతలందరూ జైల్లోనే ఉన్నారని.. త్వరలోనే జగన్ పార్టీని మూసేసుకుని జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి లక్షలాదిమంది జనం వస్తే.. జనాలు లేరని జగన్ కళ్ళులేని కబోదిలా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రౌడీల పార్టీ అని.. తాను టిడిపి నగర ఇంచార్జిగా ఉన్న సమయంలో తనను చంపాలని వైసీపీ గూండాలు చూశారని ఆరోపించారు. తనను కారుతో గుద్దించారని.. ఎన్నో అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ బావిలో దూకేస్తే దరిద్రం పోతుంది

**సూపర్ సిక్స్ సభ సక్సెస్‌పై ఎమ్మెల్యే పరిటాల సునీత సంతృప్తి, వైసీపీ నాయకుల ప్రచారంపై ఆగ్రహం**

**జిల్లాపై వరాలు కురిపించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**



అనంతపురం, (చైతన్యరథం): ప్రజల్ని బెదిరించడం.. భయపెట్టి సభలకు తరలించడం వైసీపీ నాయకులకు తెలిసిన విద్య అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎద్దేవా చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ సభ విజయవంతం గురించి మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజుల పాటు శ్రమించి.. ఈ సభను విజయవంతం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం తరలిరావడంతో పార్టీలో కూడా ఒక ఆనందం కనిపిస్తోందన్నారు. సభలో పరిటాల శ్రీరామ్ చొరవతో లక్షన్నర మందికి బిస్కెట్లు, పండ్లు, వాటర్ బాటిల్ అందజేయడాన్ని ఆమె అభినందించారు. సుమారు 3లక్షల మందికి పైగా జనం సభకు వచ్చి తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు పలికారన్నారు. ఇది సూపర్ సిక్స్ పై కనిపించిన ఆనందం మాత్రమే కాదని.. తమ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేయడమన్నారు. సభ ఇంత సక్సెస్ అయితే గ్రామాల్లో బెదిరించి సభలకు తరలించారని వైసీపీ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జిల్లాకు ఎందుకొస్తున్నారని అడిగారని.. ఆయన బుధవారం నాటి సభలో జిల్లా పై వరాల జల్లు కురిపించారన్నారు. అత్యంత కీలకమైన పేరూరు, బీటీపీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలోనే చేపడుతామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. జిల్లా అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రెడీ చేసామని చెప్పడంతో పాటు రాయలసీమలో నీటి సమస్య తీర్చే విధంగా ప్రాజెక్టులన్నీ చేపడుతున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడు లను బావిలో దూకమంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బావిలో దూకాల్సింది వారు కాదని.. నువ్వు దూకితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు.



అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' భారీ బహిరంగ సభ విజయవంతం అయినా సందర్బంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో పాల్గొన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, జీ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణి, పల్లె సింధూర రెడ్డి, విష్ణుకుమార్ రాజు, ఎం ఎస్ రాజు, ఏ.సురేంద్ర బాబు, రుడ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు



మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన " మన పట్టు మన అభిమానము " కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ మడకశిర శాసనసభ్యుడు ఎమ్మెస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి అధికారులు ప్రజలు తదితరులు

# మంత్రి లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



నందికొట్కూరు, (చైతన్యరథం): తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా మంత్రి లోకేష్ నిలిచారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ: అన్నారు. నేపాల్‌లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు చిక్కుకున్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు అన్నారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారన్నారు. రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు అన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారు అన్నారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారు అన్నారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందని అన్నారు.

# ఆపద అంటే అడ్డంగా నిలబడిపోతారు

జమ్మరమడుగు, (చైతన్యరథం): తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు మంత్రి లోకేష్ ఆపదకే అడ్డంగా నిరబడిపోతారని జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజలు: నేపాల్‌లో నెలకొన్న మారణోమంలో చిక్కుకున్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకుని బాధితులు ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు. వారితో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారన్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారన్నారు. పక్కా వ్యూహంతో ముందుకు కదిలారన్నారు. ఇంత జరుగుతున్నా జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదన్నారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. బాలనాగిరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.




# సీఎం చంద్రబాబు చొరవతోనే గిరిజనాభివృద్ధికి కేంద్రం నిధులు

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్**



అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాజం జగన్ రెడ్డి పాలనలో నిర్లక్ష్యం, మోసపూరిత పాలనకు బలైపోయిందని, ఒకవైపు పెద్దఎత్తున బాక్సైట్ మైనింగ్, అడవుల వినియోగం పేరుతో గిరిజన భూములను బలవంతంగా లాక్కుని మరోవైపు షెడ్యూల్డ్ తెగల అటవీ హక్కులను ఉల్లంఘించడం ద్వారా గిరిజనుల అస్తిత్వాన్నే ప్రమాదంలోకి నెట్టారని ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ విరుచుపడ్డారు. భూమి, నీరు, అటవీ వనరులు గిరిజనుల జీవనాధారాలని కానీ గత వైసీపీ ప్రభుత్వం వాటినే గిరిజనుల నుంచి దూరం చేసి నిలువ నీడ లేకుండా చేశారని అన్నారు. అల్లూరి జిల్లా, నేలపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనారోగ్యం బారినపడగా ఇంకా ఎన్నేళ్లు ఈ డోలీ మోతలు అంటూ వైసీపీ నాయకులు మొసలి కన్నీరు కార్చడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా గిరిజనులను మభ్యపెట్టే చర్యలు కట్టిపెట్టి వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు. 2014-19 కాలంలో గిరిపుత్రిక కళ్యాణ పథకం, గిరిగోరుముద్ద, బాలామృతం, ఎన్టీఆర్ విద్యోన్నతి, నైపుణ్యాభివృద్ధి, గిరినెట్ వంటి పథకాల ద్వారా గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో స్పష్టమైన అభివృద్ధి సాధ్యమైంది. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసి గిరిజనులను తిరిగి వెనుకబడిన స్థితిలోకి నెట్టివేసింది. 'తెలుగుదేశం ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించడం, పనుల పర్యవేక్షణ కోసం ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటుచేయడం, 205 త్రాగునీటి పథకాల ద్వారా శుద్ధమైన నీటిని అందించడం, 3.45 లక్షల గర్భిణులకు, 7.40 లక్షల బాలింతలకు పోషకాహారం అందించడం, కాఫీ సాగు విస్తరణ, గిరిజన గ్రామాల్లో గిరినెట్ టవర్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలతో గిరిజన అభివృద్ధికి నిజమైన పునాది వేసింది. అలాగే గిరి పుత్రిక కళ్యాణ పథకం, అంబేద్కర్ విదేశీ విద్య పథకం, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి చర్యలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సమాజాన్ని ప్రధానప్రవంతిలోకి తీసుకువచ్చారని కొనియాడారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటిలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్య బాధితుల ఆసుపత్రి ఖర్చులకు నిస్సహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు ంంజూరయ్యాయి. రాయచోటి నియోజకవర్గం నుండి 50 మంది లబ్ధిదారులకు 27.18 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఇద్దరు బాధితులకు రూ. 8.00 లక్షలు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబుకు, మంత్రి రాంప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు ఉపరాష్ట్రపతి సీపీ ప్రమాణస్వీకారం

### రాష్ట్రపతి భవన్‌లో చురుగ్గా ఏర్పాట్లు



మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సీపీ రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రతకు మహారాష్ట్ర గవర్నర్గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. సీపీ రాధాకృష్ణన్‌తో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ప్రమాణం చేయించే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర రాజభవన్లో బుధవారం సీపీ రాధాకృష్ణన్‌కు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తాను రాజీపడని జాతీయవాదినని చెప్పారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు ప్రజాజీవితంలో సంతోషకరమైన సమయమని పేర్కొన్నారు. పరిపాలన పరంగా, రాజకీయంగా నాకెంతో నేర్పిన రాష్ట్రమిది' అని పేర్కొన్నారు. జగదీప్ ధన్‌కడ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలోనే ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి బుధవారం నూతన ఉపరాష్ట్రపతిని కలిసి అభినందించారు.

# గుట్టుగా పోయి గుట్టుగా తిరిగొస్తారు

*- సవాలుగా మారిన రాహుల్ భద్రత*

*- ఏఐసీసీ చీఫ్‌కు లేఖ రాసిన సీఆర్పీఎఫ్*



కాంగ్రెస్ అగ్రనేత, రాయబరేలీ ఎంపీ రాహుల్ గాంధీ భద్రతాపరమైన ప్రొటోకాల్ పాటించడం లేదని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఆరోపించింది. విదేశీ పర్యటనల వేళ ఆ నియమావళిని ఉల్లంఘించారంటూ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌కు సీఆర్పీఎఫ్ లేఖ రాసింది. "రాహుల్ గాంధీ తనకు అందిస్తున్న భద్రతను సీరియస్‌గా తీసుకోలేదు. ఎక్కువ సందర్భాల్లో ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే విదేశాలకు వెళ్తున్నారు" అని సీఆర్పీఎఫ్ వీవీఐపీ సెక్యూరిటీ చీఫ్ సునీల్ ఆ లేఖలో పేర్కొన్నారు. డిసెంబర్‌లో ఇటలీ, మార్చిలో వియత్నాం, ఏప్రిల్లో దుబాయ్, జూన్లో ఖతార్, లండన్, సెప్టెంబర్లో మలేషియా పర్యటనకు రాహుల్ వెళ్లారని ప్రస్తావించారు. సీఆర్పీఎఫ్ ఎల్లో బుక్ నియమావళిని పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే, రాహుల్ నుంచి ప్రస్తుతానికి ఎలాంటి స్పందనా రాలేదు. ప్రస్తుతం రాహుల్ గాంధీ అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లీజాన్ కలిగిన జెడ్– సెక్యూరిటీ కవర్ కింద రక్షణ పొందుతున్నారు. తీవ్రముప్పు పొంచి ఉన్న వారికి ప్రభుత్వం ఈ స్థాయి భద్రతను కల్పిస్తుంటుంది. దీని కింద రాహుల్‌కు 55 మంది రక్షణగా ఉంటారు. వారిలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండోలు కూడా ఉంటారు. ఈ ఏఎస్ఎల్ కింద భద్రతా సిబ్బంది స్థానిక పోలీసులు, ఇంటెలిజెన్స్ యూనిట్లను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తిస్తారు. సదరు వీవీఐపీ పర్యటించే ప్రాంతం వద్ద ముందస్తు నిఘా ఉంచుతారు. ఇక, రాహుల్‌కు సీఆర్పీఎఫ్ ఇలా లేఖరాయడం ఇదే తొలిసారికాదు. 2020 నుంచి 113 సందర్భాల్లో భద్రతా ప్రొటోకాల్‌ను ఉల్లంఘించారని 2022లో లేఖరాసింది. మరోవైపు, 2023లో భారత్ జోడో యాత్రలో భాగంగా పలు భద్రతా వైఫల్యాలు వెలుగుచూశాయని అప్పట్లో కాంగ్రెస్ ఆరోపించింది. గత నెల 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా గుర్తుతెలియని వ్యక్తి ఒక్కసారిగా దూసుకొచ్చి.. రాహుల్‌ను ఆలింగనం చేసుకోవడం ఆందోళన కలిగించింది. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకకు మూడు దశాబ్దాలుగా అందిస్తోన్న స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ రక్షణను 2019లో కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఆ తర్వాత నుంచి సీఆర్పీఎఫ్ ఆ బాధ్యతలు చూస్తోంది.

# గనుల అక్రమార్కులపై ఉక్కుపాదం

### కొత్త చట్టానికి కర్ణాటక గవర్నర్ ఆమోదముద్ర

గనుల అక్రమార్కుల పని పట్టేందుకు కర్ణాటక సర్కారు ప్రత్యేక చట్టాన్ని తెచ్చింది. ఇటీవల విధానసభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆమోదముద్ర వేశారు. కొత్త చట్టం కింద అక్రమ గనుల తవ్వకాలు, తరలింపు కార్యకలాపాలు, నగదు లావాదేవీలు, రవాణా సంస్థలు, ఎగుమతులు, విక్రయ, కొను గోలుదారులు, మధ్యవర్తులను విచారించటం, నేరం రుజువైన వెంటనే వారి ఆస్తుల జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి సంక్రమిస్తుంది. రాష్ట్రంలో 2001-2011 మధ్య కాలంలో గనుల అక్రమాల వల్ల రూ.1.5 లక్షల కోట్ల మేర కర్ణాటక ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని, ఈ మొత్తం కేవలం 7.6 శాతం కేసులకు సంబంధించినట్లు అంచనా వేశారు. ఈ అక్రమాల్లో గాలి జనార్ధనరెడ్డికి సంబంధించిన ఆస్తుల జప్తునకు కూడా అవకాశం ఉంది. ఆయన ఓఎంసీ సంస్థ ద్వారా ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులోని బళ్లారి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో చేపట్టిన తవ్వకాలు అక్రమమని, వాటి ద్వారా రూ.884 కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని హైదరాబాదులోని సీబీఐ కోర్టు వెల్లడించిన విషయం తెలిసిందే. కర్ణాటక తాజా ఉత్తర్వుల ద్వారా కర్ణాటక సరిహద్దులోని ఆక్రమాల తాలూకా ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది.

# పాక్ దౌత్యవేత్తకు ఎన్ఐఏ సమన్లు

### భారత్‌లో విధ్వంసాలకు కుట్రదారుడిగా కేసు



పాకిస్థాన్ దౌత్యవేత్త అమీర్ జుబేర్ సిద్దిఖీకి చెన్నైలోని ఎన్ఐఏ కోర్టు సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో భాగంగా అతడిని విచారణకు పిలిచింది. భారత్‌లోని అమెరికా, ఇజ్రాయెల్ కాన్సులేట్లపై దాడులకు కుట్రలు పన్నాడని ఆ సమన్లలో పేర్కొంది. కరాచీలోని అతడి చిరునామాను కూడా నోటీసుల్లో ప్రస్తావించింది. రికార్డుల ప్రకారం సిద్దిఖీ శ్రీలంకలోని పాకిస్థాన్ హైకమిషన్ వీసా కౌన్సిలర్‌గా చివరిగా విధులు నిర్వర్తించాడు. 2018లో ఎన్ఐఏ అతడిని వాంటెడ్ జాబితాలో చేర్చింది. ఫొటోను కూడా విడుదల చేసింది. అతడి నిక్‌నేమ్ బాస్ అని ఉంటుంది. దక్షిణ భారతదేశంలో 26/11 తరహా దాడులకు కుట్ర పన్నాడని పేర్కొంటూ అదే ఏడాది ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2009 నుంచి 2016 మధ్య శ్రీలంకలో పని చేస్తున్నప్పుడు గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నే వారితో సంబంధాలు నెరిపాడని ఎన్ఐఏ తన దర్యాప్తులో గుర్తించింది. అసలు 2014లోనే సిద్దిఖీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విధ్వంసం సృష్టించేందుకు సిద్దిఖీ ఆదేశాల మేరకు భారత్‌కు వచ్చిన శ్రీలంక జాతీయుడు మహమ్మద్ సకీర్ హుస్సేన్ అప్పట్లో చెన్నైలో పోలీసులకు చిక్కాడు. ఆ కేసులో పాక్ దౌత్యవేత్తపై తొలి కేసు నమోదైంది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఆ కేసును అదే ఏడాది ఎన్ఐఏకు బదిలీ చేశారు. కాగా తాజా నోటీసుల ప్రకారం అక్టోబర్ 15న అతడు ఎన్ఐఏ కోర్టు ముందు హాజరుకావాల్సి ఉంది.

# నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు

### ఇథనాల్ వినియోగంపై విమర్శలకు కేంద్రమంత్రి గడ్కరీ కౌంటర్



ఇరవై శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. దీనిపై కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకొనే ఈ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో గురువారం నితిన్ గడ్కరీ మాట్లాడారు. ఈసందర్భంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై వ్యక్తమవుతోన్న ఆందోళనలు ప్రస్తావనకు వచ్చాయి. "మీ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో రాజకీయాలు కూడా అలాగే నడుస్తుంటాయి. కొందరు డబ్బులు చెల్లించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. ఇందన దిగుమతులకు ఇథనాల్ ఒక ప్రత్యామ్నాయం. అందుబాటు ధరలో స్వదేశంలో ఉత్పత్తి అవుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇది దోహదపడుతుంది. సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. అంతా స్పష్టంగా ఉంది. శిలాజ ఇంధనాలు దిగుమతి చేసుకోవడానికి భారత్ భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సివస్తోంది. ఈ దిగుమతి భారాన్ని తగ్గించుకొని, ఆ మొత్తాన్ని భారత ఆర్థిక వ్యవస్థలో పెట్టడమనేది మంచి చర్చ కాదా..?" అని ప్రశ్నించారు. మొక్కజొన్న నుంచి తీసిన ఇథనాల్ వల్ల రైతులు రూ.45 వేల కోట్ల మేర లాభపడ్డారని వెల్లడించారు. కాలుష్యాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని ప్రపంచం మొత్తం అంగీకరిస్తోందన్నారు. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే దిల్లీ ప్రజలు 10 ఏళ్ల జీవితాన్ని కోల్పోతారంటూ నివేదికలు ఉన్నాయని గుర్తుచేశారు. 120 ఇంధనం పాత వాహనాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందా..? డ్రైవింగ్ను దెబ్బతీస్తుందా..? అంటూ. గతంలో పలు పోస్టులు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయని, వాటిపై ఇప్పటికే కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఆ భయాలన్నీ నిరాధారమైనవని పేర్కొంది. శాస్త్రీయ ఆధారాలు, నిపుణుల విశ్లేషణకు అనుగుణంగా అవి లేవని వెల్లడించింది. ఇథనాల్ వల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుపడుతుందని వ్యాఖ్యానించింది. దానివల్ల మైలేజీలో తగ్గుదల ఉన్నప్పటికీ.. అది అతి స్వల్పమేనని వెల్లడించింది. ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పరిశీలనల్లో.. ఈ మిశ్రమ ఇంధనంతో ఇంజిన్ దెబ్బతిన్న సంకేతాలు లేవని తెలిపింది. కాగా.. శిలాజ ఇంధనాల క్షీణత, ముడిచమురు ధరల్లో అస్థిరత, కఠినమైన పర్యావరణ నిబంధనలు వంటి సవాళ్లను ప్రస్తుతం ప్రపంచ రవాణారంగం ఎదుర్కొంటోంది. మెరుగైన ఇంధన నాణ్యత, పర్యావరణ ప్రయోజనాల రీత్యా ఇథనాల్‌నుఅత్యంత అనుకూలమైన ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా నేడు ప్రపంచం భావిస్తోందని గడ్కరీ పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### *11 మంది మావోయిస్టుల మృతి*



ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ ఉరఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటనా స్థలి నుంచి మృతదేహాలతోపాటు పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ-30, ఎస్ ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్ని పర్యవేక్షిస్తున్నారు.

# ఈయూకి.. ఒక లెక్కుంది!

## భారత్ విషయంలో ట్రంప్‌ను పట్టించుకోకపోవచ్చు



భారత్‌పై ఐరోపా సమాఖ్య సైతం నూరుశాతానికి టారిఫ్‌లు పెంచాలన్న ట్రంప్ సూచన ఆచరణ సాధ్యమయ్యేలా లేదు. ఈ వారం ఐరోపా సమాఖ్య ఆంక్షల విభాగం అధిపతి అమెరికాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యాపై ఆంక్షల విషయంలో సమన్వయం కోసం చర్చలు జరగనున్నాయి. అయినా.. ఐరోపా సమాఖ్యల టారిఫ్లు, అమెరికా ఆంక్షలతో పోలిస్తే భిన్నంగా ఉంటాయి. వాటిని విధించాలంటే సుదీర్ఘమైన దర్యాప్తు జరిపి.. పన్నుల విధింపునకు బలమైన ఆధారాలను సంపాదిస్తేనే అది సాధ్యమవుతుంది.. “ఇప్పటివరకు భారత్, చైనాపై టారిఫ్ల విధింపుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు” అని ఓ ఐరోపా సమాఖ్య దౌత్యవేత్త వెల్లడించారు. ఇప్పటికే భారత్‌లో ఈయూ వాణిజ్య ఒప్పందం చివరిదశకు చేరిందని చెప్పారు. ఈక్రమంలో టారిఫ్‌లు విధిస్తే ఈ ఒప్పందం ప్రమాదంలో పడనుంది. ఒకవేళ టారిఫ్లు విధించాల్సి వచ్చినా.. నిర్దిష్టమైన సంస్థనే లక్ష్యంగా చేసుకొంటారు కానీ, గంపగుత్తగా విధించరు. ఎందుకంటే ఈ టారిఫ్లు భారీ నష్టాలు కలిగిస్తాయని మరో అధికారి పేర్కొన్నారు. సదరు సంస్థ రష్యాతో వ్యాపారం ఆపేసిన వెంటనే టారిఫ్లను తొలగించే వీలుంది.

ఇటీవల ఐరోపా సమాఖ్య నేతలతో చర్చలు జరిపిన ట్రంప్.. ఓ ప్రతిపాదనను తీసుకొచ్చారు. రష్యానుంచి చమురుకొంటున్న భారత్‌పై అమెరికాలాగే ఈయూ కూడా టారిఫ్‌లు విధించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అయితే ఈ విషయంపై బహిరంగంగా వ్యాఖ్యానించేందుకు ఐరోపా సమాఖ్య నిరాకరించింది. ఇప్పటికే ఈయూ రష్యాపై భారీగా ఆంక్షలు విధించింది. వీటిల్లో అత్యధిక శాతం రష్యా బెలారస్ ఎరువులు, వ్యవసాయోత్పత్తులపైనే విధించాయి. ప్రమాదకరస్థాయిలో మాస్కో ఆధారపడటాన్ని తగ్గించుకొనేందుకే వీటిని విధించినట్టు వెల్లడించింది.

### భారత్-అమెరికా విభేదాలు తగ్గుతూ..

భారత్ అభిప్రాయభేదాలు తగ్గించుకొనేందుకు సిద్ధమన్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల కాలంలో సంకేతాలు ఇస్తున్నారు. బుధవారం ఆయన స్పందిస్తూ మోదీతో చర్చలు జరిపేందుకు ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ఇరుదేశాల మధ్య బంధం బలంగా ఉందని పేర్కొన్నారు. దీనిని ట్రంప్ రీపోస్టు చేశారు. మరోవైపు ఇరుదేశాల ప్రతినిధులు వాణిజ్య ఒప్పందాన్ని ఓ కొలిక్కి తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఇవి ఫలించవచ్చని భావిస్తున్నారు.

# అమెరికా చేసిందే చేశాం

- ఖతార్‌పై దాడులను సమర్థించుకున్న ఇజ్రాయెల్
- ఖండించిన దేశాలపై నెతన్యాహు అసహనం

హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేపట్టిన దాడులను ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడుతూ.. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. ‘9/11 దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం’ అని నెతన్యాహు దాడులను సమర్థించుకున్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్‌పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్‌కు ఆ దేశం సురక్షితమైన



స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు.

ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్ సహా పలు దేశాలు దాడులను ఖండించాయి.

# లైంగిక వేధింపుల కేసు.. లక్షల ఫైళ్లు!!

## ఆస్ట్రేలియాలో గుగుర్పాటు ఘటన

ఆస్ట్రేలియాలో దారుణ విషయం వెలుగు చూసింది. చిన్నారుల సంరక్షణ కేంద్రంలో పనిచేసే వ్యక్తిపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. అతడి వద్ద అనేక ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని విశ్లేషించగా.. లక్షలాది ఫైళ్లున్నాయని గుర్తించారు. లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి చిన్నారుల సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న ఓ వ్యక్తిని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు జులైలో అరెస్టు చేశారు. ఇటీవల అతడి నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు అనేక ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో దాదాపు 14లక్షల ఫైళ్లున్నట్టు గుర్తించారు. వాటిని విశ్లేషించే పనిలో నిమగ్నమైన ఫోరెన్సిక్ అధికారులు.. అందులో 5.5 లక్షల చిత్రాలే ఉన్నాయని కనుగొన్నారు. ఇవన్నీ లైంగిక వేధింపులకు సంబంధించినవి కానప్పటికీ.. వీటిని శోధించడం అతిపెద్ద పని అని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఉన్న డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమయ్యామని, బాధితుల గోప్యతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అయితే, కోర్టు ఆదేశాల దృష్ట్యా నిందితుడి వివరాలు కూడా బయటకు వెల్లడించలేదు.



# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా కుల్మన్



రాజకీయ అస్థిరతతో కల్లోల పరిస్థితిలో పడిన నేపాల్‌కు తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్ బాధ్యతలు తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఆయన పేరును జన్-జెడ్ ప్రతిపాదించగా.. అన్నివర్గాల నుంచి ఆమోదం లభించినట్టు సమాచారం. మరికాసేపట్లో ఈ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నేపాల్లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్మండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్ బోర్డు మాజీ ఎండీ కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినించాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సీజేగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా... బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి, జెన్-జెడ్ సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్లో చెలరేగిన హింస కాస్త సద్దుమణిగింది. తీవ్ర హింసాత్మక ఘటనలు జరగడంతో మంగళవారమే ప్రధాని కేపీ శర్మ ఓలి సహా, పలువురు మంత్రులు రాజీనామా చేయడంతో ఆందోళనకారులు శాంతించారు. దేశంలో శాంతిభద్రతల బాధ్యతలను మంగళవారం రాత్రినుంచే చేపట్టిన సైన్యం.. కర్ఫ్యూ విధించి కాఠ్మండూ వీధుల్లో కవాతు నిర్వహించిన సంగతి తెలిసిందే.

# రష్యా సైన్యంలో చేరొద్దు

## ఆ ఆఫర్లు ప్రమాదకరం: కేంద్రం హెచ్చరిక



ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంలో కొందరు భారతీయులు రష్యా సైన్యం తరపున పనిచేస్తున్నట్టు పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ అంశం కేంద్రం దృష్టికిరాగా.. ఈ నియామకాలపై గురువారం విదేశాంగశాఖ స్పందించింది. రష్యన్ ఆర్మీ ఆఫర్లు ప్రమాదకరమని హెచ్చరించింది. “రష్యా సైన్యంలో భారతీయ పౌరులను నియమించుకున్నట్టు ఉన్న నివేదికలు మా దృష్టికి వచ్చాయి. రష్యా సైన్యంతో పనిచేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఇప్పటికే ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించింది. ఇదంతా ప్రమాదకర వ్యవహారం కాబట్టి.. రష్యా సైన్యంలో చేరేందుకు ఇచ్చే ఆఫర్లకు దూరంగా ఉండాలని, అందులో చేరొద్దని మరోసారి సూచిస్తున్నాం. అక్కడ పనిచేస్తున్న వారిని కూడా వెనక్కి పంపించాలని కోరుతూ రష్యా అధికారులతో చర్చలు జరుపుతున్నాం. బాధిత కుటుంబాలనూ సంప్రదిస్తున్నాం” అని ప్రభుత్వ ప్రకటన ద్వారా విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అప్రమత్తం చేశారు. నిర్మాణపనుల సాకుతో తమను రష్యాకు రప్పించి యుద్ధంలో మోహరించారని ఉక్రెయిన్‌లోని దొనెట్స్ ప్రాంతంలోని ఇద్దరు భారతీయులు ఆరోపించారు. వారు స్టూడెంట్ లేక విజిటర్స్ వీసామీద అక్కడికి వెళ్లారని సమాచారం. ఈ విషయం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ఈ వ్యవహారాన్ని ఢిల్లీ, మాస్కోలోని రష్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. గతంలోనూ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం.. అక్కడ ఉన్నవారిని స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంపై తీవ్రఒత్తిడి తీసుకువచ్చింది. గతేడాది రష్యాలో పర్యటించిన ప్రధాని మోదీ.. ఈ పరిస్థితి గురించి పుతిన్‌తో ప్రధానంగా చర్చించిన విషయం తెలిసిందే.

## దులీప్ ట్రోఫీ ఫైనల్..

# కుప్పకూలిన సౌత్‌జోన్

**- తొలి ఇన్నింగ్స్‌లో 149కి ఆలౌట్**

**- సెంట్రల్ జోన్ 50/0**



దులీప్ ట్రోఫీ-2025 ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సౌత్ జోన్ కుప్పకూలింది. సెమీఫైనల్లో బ్యాటింగ్‌లో దుమ్ములేపిన సౌత్ జోన్.. తుది పోరులో మాత్రం తడబడింది. బెంగుళూరు వేదికగా సౌత్ జోన్, సెంట్రల్ జోన్ మధ్య గురువారం ఫైనల్ మ్యాచ్ ప్రారంభయింది. టాస్ గెలిచిన సెంట్రల్ జోన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్‌ను దిగిన సౌత్ జోన్ మొదటి ఇన్నింగ్స్‌లో 63 ఓవర్లకు 149 పరుగులకు ఆలౌటైంది. సౌత్‌జోన్ బ్యాటర్లలో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (31) టాప్ స్కోరర్ గా నిలిచాడు. సల్మాన్ నిజర్ (24), అంకిత్ శర్మ (20) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ (4) కూడా నిరాశ పరిచాడు.

సారాంశ్ జైన్, కుమార్ కార్తికేయ స్పిన్ వలలలో చిక్కుకుని సౌత్ జోన్ బ్యాటర్లు విలవిల్లాడారు. సరాంశ్ జైన్ అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. 24 ఓవర్లు బౌలింగ్ చేసిన అతడు 49 పరుగులిచ్చి 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కుమార్ కార్తికేయ 21 ఓవర్లు బౌలింగ్ చేసి.. 53 పరుగులిచ్చి 4 వికెట్లు కూల్చాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన సెంట్రల్ జోన్ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 19 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 50 పరుగులు చేసింది. క్రీజులో డానిస్ మాలేవర్ 28 (64 బంతుల్లో), అక్షయ్ వాడ్కర్ 20 (52 బంతుల్లో) ఉన్నారు.

సౌత్ జోన్ జట్టులో నారాయణ్ జగదీశన్, దేవత్ పడిక్కల్ లేని లోటు స్పష్టంగా కన్పిస్తోంది. వీరిద్దరు ఆస్ట్రేలియా-'ఎ' జట్టుతో జరిగే అనధికారిక టెస్టు సిరీస్‌కు ఎంపిక కావడంతో దులీప్ ట్రోఫీ ఫైనల్లో భాగం కాలేదు. కాగా సెమీఫైనల్లో జగదీశన్ భారీ సెంచరీతో కదం తొక్కగా.. పడిక్కల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇక బ్యాటింగ్లో విఫలమైన సౌత్ జోన్ కనీసం బౌలింగ్‌లోనైనా రాణిస్తుందో లేదో చూడాలి.

# ఐసీసీ మహిళల వన్‌డే వరల్డ్ కప్

**- అంపైర్లు, మ్యాచ్ రిఫరీలు మొత్తం మహిళలే**




మహిళల క్రికెట్ అభివృద్ధి దిశగా ఐసీసీ మరో కీలక అడుగు వేసింది. 13వ మహిళల వన్డే వరల్డ్ కప్ (2025) కోసం 14 మంది మహిళా అంపైర్లు, నలుగురు మహిళా మ్యాచ్ రిఫరీలను ఎంపిక చేసింది. మహిళల వన్డే వరల్డ్ కప్ చరిత్రలో పూర్తిగా మహిళా అధికారులనే నియమించడం ఇదే మొదటిసారి. ఈ చారిత్రక నిర్ణయం తీసుకోవడంలో ఐసీసీ అధ్యక్షుడు, బీసీసీఐ మాజీ కార్యదర్శి జై షా కీలకపాత్ర పోషించారు. ఇది మహిళల క్రికెట్ ప్రయాణంలో కీలక ఘట్టమని ఆయన అన్నారు. మొత్తమ్మీద చూస్తే అందరూ మహిళా అధికారులే ఉన్న నాలుగో గ్లోబల్ టోర్నమెంట్ ఇది. 2022 కామన్వెల్త్ క్రీడలు, తాజాగా జరిగిన రెండు టీ20 వరల్డ్‌కప్ టోర్నీల్లో మ్యాచ్ అధికారులుగా మొత్తం మహిళలే వ్యవహరించారు.

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక ఉమ్మడి ఆతిథ్యంలో జరగనుంది. ప్యానల్ లో 14 మంది అంపైర్లు, నలుగురు మ్యాచ్ రెఫరీలు తమ సేవలందించనున్నారు. మహిళా అంపైర్లలో.. చాలామంది క్రికెట్ అభిమానులకు సుపరిచతమైన వారే ఉన్నారు. క్లెయిర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌కు ఇది మూడో మహిళల ప్రపంచ కప్. అలాగే.. లారెన్ అగెన్‌బాగ్, కిమ్ కాటన్‌కు ఇది రెండో టోర్నీ. మ్యాచ్ రెఫరీ ప్యానల్.. అనుభవజ్ఞులు, కొత్తవారితో సమతూకంగా ఉంది. ట్రూడీ ఆండర్సన్, షాంద్రే ఫ్రిట్జ్, జీఎస్ లక్ష్మి, మిచెల్ పెరీరా ఈ ప్యానల్ సభ్యులుగా ఉన్నారు.

పూర్తిగా మహిళా అంపైర్లు, మ్యాచ్ రెఫరీలతో మెగా టోర్నీ నిర్వహించనుండటాన్ని చరిత్రాత్మకమైన మార్పుగా ఐసీసీ చైర్మన్ జైషా కొనియాడారు. 'ఇది మహిళల క్రికెట్ ప్రయాణంలో ఒక అద్భుత ఘట్టానికి నాంది. ఈ ముందడుగు కొత్త ఒరవడికి మార్గం సుగమం చేస్తుందని మేం ఆశిస్తున్నాం. పూర్తిగా మహిళలతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేయడం కేవలం మైలురాయి మాత్రమే కాదు. క్రికెట్లో స్త్రీ పురుష సమానత్వాన్ని పెంపొందించడానికి ఐసీసీ చూపుతున్న నిబద్ధతకు ప్రతిబింబం అని జైషా పేర్కొన్నారు.

## గ్రీస్‌కు మకాం మార్చిన జకోవిచ్?



టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్‌ను ఇకనుంచి సెర్బియా స్టార్ అని పిలవలేమనే పరిస్థితులు వస్తున్నాయి. జకోవిచ్ తన మకాంను సెర్బియా నుంచి గ్రీస్‌కు మార్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రీక్ గోల్డెన్ వీసాకు జకోవిచ్ దరఖాస్తు చేసినట్లు సమాచారం. గ్రీక్ రాజధాని ఏథెన్స్‌లోని సెయింట్ లారెన్స్ కాలేజీలోనూ తన పిల్లలు స్టెఫాన్, తారా కోసం అడ్మిషన్లు తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అక్కడ ఓ ఇంటిని కూడా కొనుగోలు చేశాడని కథనాలు వెలువడ్డాయి.

ఇటీవల వరకూ 'సెర్బియా అంబాసిడర్'గా ప్రధాని అలెక్సాండర్ వుకిక్ నుంచి ప్రశంసలు అందుకొన్న జకోవిచ్ ఇప్పుడు విరోధిగా మారిపోవడం గమనార్హం. సెర్బియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన విద్యార్థులకు జకోవిచ్ మద్దతు పలికాడు. దీంతో అతడిపై అక్కడి ప్రభుత్వం నుంచి తీవ్ర స్థాయిలో ఒత్తిడి వచ్చింది. ఈ కారణంతో తన సొంత దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని జకోవిచ్ భావించినట్లు వార్తలు వచ్చాయి. గత డిసెంబర్ లో ఉద్రిక్తతల వల్ల 16 మంది ప్రాణాలు విడిచినట్లు సమాచారం. 'స్టూడెంట్స్ ఆర్ చాంపియన్స్' అని ఉన్న స్వెట్టర్‌ను ధరించి మరీ తన ఫొటోలను జకోవిచ్ సోషల్ మీడియాలో పోస్టు చేయడం సంచలనంగా మారింది.

ఆ టోర్నీ నిర్వహణ కోసం..

సెర్బియా ఓపెన్ లేదా బెల్‌గ్రేడ్ ఓపెన్ టోర్నీని జకోవిచ్ కుటుంబమే నిర్వహిస్తోంది. 2009 నుంచి మొన్నటివరకూ సెర్బియా ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో మద్దతు లభించింది. కానీ, ఈసారి సెర్బియాలో జరిగే పరిస్థితులు లేకపోవడంతో బెల్‌గ్రేడ్ ఓపెన్‌ను ఏథెన్స్‌లో నిర్వహించాలని జకోవిచ్ ఫ్యామిలీ భావిస్తోంది. భవిష్యత్తులో పరిస్థితులు సద్దుమణిగితే మళ్లీ సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లోనే టోర్నీ జరిగే అవకాశాలు ఉంటాయని జకోవిచ్ ఫ్యామిలీ పేర్కొంది.

## ఛేదనలో ఇన్నింగ్స్ తొలిబంతికే సిక్స్..

**- అభిషేక్ అరుదైన ఘనత**



టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో రికార్డు సృష్టించాడు. అభిషేక్ దూకుడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మిస్టర్ 360గా అభిమానులు పిలుచుకునే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ఆశ్చర్యపోయేలా షాట్లు కొట్టడంలో అభిషేక్ దిట్ట. అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో అత్యధిక స్ట్రయిక్ రేట్ (193.50) కలిగిన బ్యాటర్ అతడే. ఇక ఐసీసీ ర్యాంకుల్లోనూ అగ్రస్థానం అభిషేక్ శర్మదే. అనతికాలంలోనే టాప్ ర్యాంకు చేరుకోవడానికి కారణం అతడి బ్యాటింగ్ ప్రదర్శనే. ఇప్పుడు ఆ ఆటతీరుతో ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. భారత్ తరపున ఈ ఫీట్ సాధించిన తొలి ప్లేయర్ నిలిచాడు.

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో టీమ్ ఇండియా 9 వికెట్ల తేడాతో మరో 93 బంతులు మిగిలిఉండగానే విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ 57 పరుగులకే ఆలౌటైంది. అనంతరం లక్ష్యఛేదనలో భారత్ దూకుడుగా ఆడేసింది. తన చిన్ననాటి స్నేహితుడు శుభమన్ గిల్ (20) తో కలిసి అభిషేక్ (30: 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) ఇన్నింగ్స్‌ను ఆరంభించాడు. యూఏఈ బౌలర్ హైదర్ అలీ వేసిన తొలి బంతినే అభిషేక్ సిక్స్‌గా మలిచాడు. ఇలా టీ20ల్లో లక్ష్య ఛేదనకు దిగినప్పుడు మొదటి బంతికే సిక్స్ కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్ కావడం గమనార్హం. గతంలో ఇంగ్లాండ్‌పై రోహిత్ (2021), జింబాబ్వేపై యశస్వి జైస్వాల్(2024), ఇంగ్లాండ్‌పై సంజుశాంసన్ (2025) తొలి బంతిని సిక్స్‌గా కొట్టారు. అయితే వీరంతా తొలుత టీమిండియా బ్యాటింగ్ చేసినప్పుడు మాత్రమే అలాంటి ఫీట్ సాధించారు.

## ఆరు నెలలు బెంచ్‌కే పరిమితం..

# కట్ చేస్తే మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన





ఆరు నెలల పాటు బెంచ్‌కి పరిమితం చేశారనే అక్రోశంతో బౌలింగ్‌లో చెలరేగిపోయిడు కుల్‌దీప్ యాదవ్. చైనామన్ బౌలర్ కుల్‌దీప్ యాదవ్‌ను జట్టు మేనేజ్‌మెంట్ ఆరు నెలల పాటు బెంచ్‌కే పరిమితం చేసింది. ద్వైపాక్షిక సిరీస్‌కు ఎంపిక చేస్తారు. టోర్నీలకూ తీసుకుంటారు. కానీ, ఆడించలేదు. అవకాశం ఇవ్వలేదు. అయితే తనను బెంచ్‌కే పరిమితం చేయడం ఎంత పొరపాటో ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో యూఏఈపై బుధవారం జరిగిన మ్యాచ్‌లో తన ప్రదర్శనతో తెలియజేశాడు. కేవలం 13 బంతులను మాత్రమే వేసిన కుల్‌దీప్ 7 పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 'గా నిలిచాడు. యూఏఈ చిన్న జట్టే కానీ, ఇక్కడ కుల్‌దీప్ ప్రదర్శనను మెచ్చుకోవాల్సిందే.

ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా దుబాయ్‌కు చేరుకున్నాక, అందరి మదిలో ఇద్దరే మెదిలారు. ఒకరు సంజు శాంసన్ కాగా.. మరొకరు కుల్‌దీప్ యాదవ్ వీరికి అవకాశం వస్తుందా? అనేది సగటు అభిమానికి ఎదురైన సందేహం. తొలి మ్యాచ్‌లోనూ యూఏఈపై సంజు, కుల్‌దీప్‌లను మేనేజ్‌మెంట్ ఆడించింది. బ్యాటింగ్ చేసే అవకాశం సంజుకు రాకపోయినా.. కీపింగ్‌లో మాత్రం ప్రతిభ చూపించాడు. ఇక కుల్‌దీప్ అయితే తానెంత ప్రమాదకారి బౌలర్‌నో రుజువు చేశాడు. చాన్నాళ్లకు వచ్చిన అవకాశాన్ని రెండు చేజేతులా గట్టిగా ఒడిసిపట్టాడు. ఇక నుంచి తనను బయట బెంచ్‌కే పరిమితం చేయొద్దంటూ మేనేజ్‌మెంట్‌కు హెచ్చరిక పంపించాడు.

జట్టులోకి తీసుకున్నా.. అవకాశం రాకపోతే ఎంతటి క్రికెటర్‌కైనా బాధ కలగడం సహజం. కుల్‌దీప్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆరు నెలలపాటు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ప్రతి జట్టులోనూ అతడు ఉన్నాడు. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లకు ఎంపికైన కుల్‌దీప్ కేవలం రెండే వన్డేల్లో ఆడాడు. ఐదు టీ20ల్లో ఒక్కసారి కూడా ఛాన్స్ రాలేదు. ఆ తర్వాత దుబాయ్ లోనే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన కుల్‌దీప్‌ను ఇంగ్లాండ్ తో సుదీర్ఘమైన టెస్టు సిరీస్‌కు ఎంపిక చేశారు. ఒక్క మ్యాచ్‌లోనూ ఆడించలేదు. ఇతర క్రికెటర్లు అయితే ఎక్కడో ఒకచోట తమ అసహనాన్ని వ్యక్తం చేసేవాళ్లే. కానీ, కుల్‌దీప్ మాత్రం కష్టాన్నే నమ్ముకున్నాడు. ఇంకా ఎక్కువ ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టాడు. దుబాయ్ పిచ్ స్పిన్‌కు అనుకూలం కావడంతో కుల్‌దీప్ యాదవ్‌కు ఛాన్స్ ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో వచ్చిన ఛాన్స్‌ను కుల్‌దీప్ ఒడిసిపట్టుకున్నాడు.

కుర్దీప్ యాదవ్ బలం ఫ్లయిటెడ్ డెలివరీ. ప్రత్యర్థి బ్యాటర్లను బుట్టలో వేసే అస్త్రం. మూడు వికెట్లను ఒకే ఓవర్లో తీయడం మాత్రం అద్భుతమే. తన 'వాడి' ఇంకా తగ్గలేదని నిరూపించాడు. పవర్ ప్లే ముగిసిన తర్వాత బ్యాటర్లు ఎక్కువగా హిట్టింగ్ చేయడానికి ముందుకు రారు. కానీ, కుల్‌దీప్ మాత్రం వారిని అలా ఊరించేలా చేస్తాడు. రాబోయే పాకిస్థాన్ మ్యాచ్‌లోనూ కుల్‌దీప్ నుంచి అభిమానులు మరింత పదునైన బౌలింగ్ ఆశించడం ఖాయం.



## కోర్టులో హన్సికకు చుక్కెదురు

నటి హన్సికకు బాంబే హైకోర్టులో చుక్కెదురైంది. గృహహింస కేసుకు సంబంధించి ఆమె దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోదరుడి భార్య ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై గతంలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్సును 2020లో వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సిక సహా సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హన్సిక, ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించారు.



# బాస్‌తో డ్యాన్స్.. కల నెరవేరింది

అగ్ర హీరో చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుందని, 'మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో తనకు ఆ కల నెరవేరిందన్నారు పొలాకి విజయ్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఇది. నయన తార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న మూవీకి సంబంధించిన పాటను చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కి రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్టును పెట్టారు. "చిన్నప్పటి కల.. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఆసక్తి పెంచుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలని అను కున్నానో... ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్సు గాడ్ చిరంజీవికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి, సుస్మిత, సాహు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సహకారానికి ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. నాకైతే ఇంకా స్పెషల్. ఎందుకంటే నాకు ఇష్టమైన హీరో, మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. ఈ కట్టె కాలే వరకూ మీ ఫ్యాన్నే" అని విజయ్ పేర్కొన్నారు. కొబ్బరిమట్ట' సినిమాలోని 'అఆఇఈ' పాటతో కొరియోగ్రాఫర్‌గా విజయ్ ప్రయాణం మొదలైంది. నక్కిలిసు గొలుసు (పలాస), మార్ ముంతా చోడ్ చింతా (డబుల్ ఇస్మార్ట్), కళ్లజోడు కాలేజ్ పాప (మ్యాడ్) లాంటి హుషారైన గీతాలు విజయ్ కొరియోగ్రఫీ చేసినవే. 'పుష్ప'తో ఆయనకు మరింత క్రేజ్ దక్కింది. గణేశ్ ఆచార్య మాస్టర్‌తో 'ఊ అంటావా'కు వర్క్ చేసిన విజయ్.. 'పుష్ప 2'లోని 'గంగమ్మ తల్లి జాతర, 'పుష్ప పుష్ప' పాటలతో అదరగొట్టారు.



## ఓవర్సీస్‌లోనూ మిరాయ్ దూకుడు

తేజ సజ్జ, రితిక నాయక్ జోడీగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన విజువల్ ట్రీట్ "మిరాయ్". మొదటినుంచీ మంచి బజ్‌ని సొంతం చేసుకున్న సినిమా ఎట్టకేలకి గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అయ్యింది. ఇప్పుడు మిరాయ్ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లోనూ అదరగొడుతుంది. సాలిడ్ బుకింగ్స్‌తో మంచి ప్రీమియర్స్ నంబర్స్‌ని అందుకొని రిలీజ్‌కి ముందే 2 లక్షల డాలర్స్ మార్క్ అందుకోవడం.. సినిమా బజ్‌ని తెలియచెప్పేదే. మిరాయ్ సినిమా హవా గట్టిగానే ఉందని ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ కూడా అంచనా వేస్తున్నారు. చిత్రంలో రానా దగ్గుబాటి కూడా నటించగా.. మరిన్ని సర్ప్రైజ్‌లు స్క్రీన్‌మీదే తెలుస్తాయని మేకర్స్ గట్టిగా చెబుతున్నారు. గౌర హరి సంగీతం అందించిన సినిమాని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించింది. ఈరోజు థియేటర్లకు వస్తున్న 'మిరాయ్' ఎలాంటి సన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

## టీజర్‌కు వచ్చిన తెలుసు కదా

సిద్ధు జొన్నలగడ్డ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'తెలుసు కదా'. నీరజ కోన దర్శకత్వంలో రానున్న సినిమాలో సిద్ధు సరసన రాశీ ఖన్నా, శ్రీనిధిశెట్టి కనిపించనున్నారు. అక్టోబర్ 17న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ దీని టీజర్‌ను విడుదల చేసింది. సిద్ధు తనశైలిలో డైలాగులు చెబుతూ అలరిస్తున్నారు. 70శాతం ఏంజిల్.. 30శాతం డెవిల్. 'తెలుసు కదా' అంటున్న టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది.



## కాంతార-1కు షాకింగ్ ఓటీటీ డీల్

ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రాజెక్టుల్లో 'కాంతార-1' ఒకింత ప్రత్యేకమనే చెప్పాలి. రిషబ్‌శెట్టి హీరోగా స్వీయ దర్శకత్వంలో తెర కెక్కించిన డివోషనల్ పీరియాడిక్ డ్రామాకోసం ఫ్యాన్స్ కళ్లు కాయల కాచేలా చూస్తున్నారనడం అతిశయోక్తి కాదు. మేకర్స్ ఈ సినిమాను గ్లోబల్ లెవెల్లో ప్లాన్ చేస్తూ.. రిలీజ్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కాంతార -1 బజ్‌కు అనుగుణంగానే ఓటీటీ డీల్ సైతం గతం లోనే సెట్టైపోయింది. అమెజాన్ ప్రైమ్ సంస్థ భారీ మొత్తంతో ఓటీటీ హక్కుల్ని సొంతం చేసుకున్నట్టు గతంలోనే ప్రకటించుకుంది. అయితే ఇపుడు భారీ ఫిగర్ విషయంలోనే విస్తుపోయే అప్‌డేట్ వచ్చింది. ప్రైమ్ వీడియో ఏకంగా రూ.125కోట్లు ఇచ్చి కాంతార-1ని సొంతం చేసుకుందట. అయితే ఇది కేవలం సౌత్ భాషలువరకు మాత్రమేనా?హిందీ కూడా కలిపా? అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా హొంబళే ఫిల్మ్స్ ప్రాజెక్టు నిర్మించింది.



## ఆలస్యంగా తెలుసుకున్నా..

"గతంలో గ్యాప్ లేకుండా సినిమాలు చేయడమే సక్సెస్ అని నమ్మేదాన్ని. ఏడాదిలో ఐదు సినిమాలు విడుదలైన సందర్భాలూ ఉన్నాయి.వరుసగా సినిమాలు చేయాలి. బ్లాక్ బస్టర్స్‌లో నటించాలి. టాప్ 10 నటీనటుల జాబితాలో ఉండాలని భావించేదాన్ని, కానీ, ఇప్పుడు నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. రెండేళ్లుగా నా సినిమాలు విడుదల కాలేదు, నేను టాప్ 10 లిస్టులోనూ లేను. నా దగ్గర రూ.వెయ్యి కోట్ల సినిమాలు కూడా లేవు.. అయినా ఉన్నంతలో హ్యాపీగా ఉన్నా" అంటోంది సమంత. "గతంలో ఎప్పుడూ భయపడుతూ ఉండేదాన్ని. ప్రతి శుక్రవారం నాలో ఆందోళన. ఇండస్ట్రీలో రేపు ఎవరో ఒకరు నా స్థానాన్ని భర్తీ చేస్తారేమో అని శుక్రవారం బాక్సాఫీసు నంబర్లు క్యాలిక్యులేషన్స్ వేసుకుంటూ ఉండేదాన్ని. నా ఆత్మగౌరవం మొత్తం ఆ నంబర్ల మీదే ఉందనుకునేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. నా ఫాలోవర్స్ చాలామంది నా గ్లామర్, సినిమాలవల్లే నన్ను ఫాలో అవుతున్నారని నాకు తెలుసు. కానీ, వారికోసం నేను ఏడాదినుంచి హెల్త్ పాడ్కాస్టు నిర్వహిస్తున్నా. ఆరోగ్యానికి సంబంధించిన ఏ సమాచారం కావాలన్నా ఎక్కడో వెతికే అవసరం ఉండకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నా" అంటోంది సమంత. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్ డమ్'లో శామ్ నటిస్తోంది. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, సమంతతోపాటు అలీ ఫజల్ కీలక పాత్రలో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

